RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 334 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మార్చి , 10 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## విజయశాంతికి టికెట్..!

తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్...
విజయశాంతికి టికెట్
తెలంగాణలో ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు
ఒకటి స్థానం బీఆర్ఎస్ పరం!
మిగిలిన మూడింటికి నేడు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
మరో ఎమ్మెల్సీ స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన కాంగ్రెస్...



**హైదరాబాద్, మార్చి ,09, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. త్వరలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాల కు అభ్యర్థుల ఎంపిక కోసం కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తులు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. తాజాగా ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులతో కాంగ్రెస్ అధిష్ఠానం నేడు జాబితా విడుదల చేసింది. ఇందులో నటి, మాజీ ఎంపీ విజయశాంతి పేరు కూడా ఉంది. విజయశాంతితో పాటు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేర్కొంది. కాగా, ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కనుండగా... నాలుగు కాంగ్రెస్ కు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో, ముగ్గురితో జాబితా ప్రకటించిన ఏఐసీసీ... నాలుగో స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 20న పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారు

*తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదు: సీఎం రేవంత్*

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారు: సీఎం



హైదరాబాద్, మార్చి ,09, తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు.

## భారత్‌కు యుద్ధ ముప్పు..!

### ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు!

*రెండు పొరుగు దేశాల నుంచి ఏకకాలంలో భారత్‌కు యుద్ధ ముప్పు పొంచివుందంటూ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ అంశం తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భా రత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్థాన్‌లు కుమ్మక్కవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్, మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండటమేనని పేర్కొన్నారు. చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి నేడున్న పరిస్థితి ఇది అని ఆయన అన్నారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబం ధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని అన్నారు. అయితే, భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.*

# బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్



తెలంగాణ పత్రిక :హైదరాబాద్, మార్చి 9: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఏడాది గ్యాప్ తరువాత అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమైయ్యారనే వార్త బిఆర్ ఎస్ క్యాడర్ లో మాంచి జోష్ నింపింది. అవును మీరు వింటున్నది నిజమే,ఈనెల 12వ తేది నుండి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు కేసీఆర్ నిర్ణయించుకున్నారట. సరిగ్గా ఏడాది క్రితం బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చినా , అది ఒక్కరోజే , అలా బడ్జెట్ అవ్వగానే, ఇలా మీడియా పాయింట్ లో మాట్లడి వెళ్లిపోయారు. అది మొదలు ఆ తరువాత అసెంబ్లీ వైపే కన్నెత్తి చూడలేదు గులాబి బాస్ కానీ సారి అలా కాదట, అది కొత్త ప్రభుత్వం కాబట్టి వదిలేశాం , ఇప్పుడు అలా కాదు..గులాబి గట్టిదెబ్బ ఎలా ఉంటుందో చూపిస్తామంటున్నారట కేసిఆర్. తాజాగా క్యాబినెట్ నిర్ణయంతో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారైయ్యాయి. ఈనెల 12వ తేది నుండి 27వ తేది వరకూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఈనేపథ్యంలో సమావేశాల మొదటి రోజునుండే ఈసారి కేసీఆర్ హాజరు కాబోతున్నారని సన్నిహితుల చెప్పేశారట. గత ఏడాది బడ్జెట్ అవ్వగానే రావడం కాకుండా ఈసారి బడ్జెట్ లో లోపాలు, కేటాయింపులను ఎత్తిచూపడంతోపాటు ,పెండింగ్ ప్రాజెక్టుల మొదలు ఆరు గ్యారంటీల వరకూ అసెంబ్లీలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని ఫిక్స్ అయ్యారట

## బీజేపీకి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు?



హైదరాబాద్,మార్చి,09,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటిరాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించిన కమలం పార్టీ, తాజాగా 2 ఎమ్మెల్సీలను ఖాతాలో వేసుకోవటం కీలక పరిణామంగా మారింది. అంతేకాదు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది. ఇక ఈ విజయంతో ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి? తెలంగాణపై మరింత ఆశలు పెంచుకునేలా చేసింది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తమ పాలన ఉందంటూ మంత్రులు, నేతలు చెబుతూ వస్తున్నారు. కట్ చేస్తే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాకే తగిలింది. టీచర్ స్థానాలను పక్కనపెడితే గ్రాడ్యుయేట్ స్థానాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించింది. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది. పలువురు మంత్రులే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించినప్పటికీ? సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలతో ఓ రకంగా హస్తం పార్టీకి గట్టి షాకే తగిలినట్లు అయింది.అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటం కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమైన పరిణామమనే చెప్పొచ్చు. వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నప్ప టికీ పట్టభద్రులు తీర్పు మరోలా వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని ప్రచారం చేసినప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. క్షేత్రస్థాయిలో వారు అనుకున్నంత సానుకూలత కనిపించటం లేదన్న విషయం స్పష్టమవుతోంది.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత...



**హైదరాబాద్, మార్చి ,09, తెలంగాణ పత్రిక :** ఇటీవల మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, మూసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తెలిసిందే. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దాంతో తీగల కృష్ణారెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనేడు తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కనిష్క్ రెడ్డి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు, కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## సిరియాలో అల్లర్లు.. ప్రతీకార హత్యల్లో 1000 మందికిపైగా మృతి



*సిరియా భద్రతా దళాలు.. పదవీచ్యుత అధ్యక్షుడు బషర్ అసద్ మద్దతుదారులకు మధ్య రెండ్రోజులుగా జరుగుతున్న ఘర్షణలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రతీకార హత్యల్లో 1000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 14 ఏళ్ల క్రితం మొదలైన సిరియా ఘర్షణల్లో ఇంత భారీ స్థాయిలో హింస చెలరేగడం ఇదే తొలిసారి. ఈ ఘర్షణల్లో 745 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్టు బ్రిటన్‌కు చెందిన 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' పేర్కొంది. వీరిలో ఎక్కువమంది కాల్పుల్లో మరణించినట్టు తెలిపింది. 125 మంది ప్రభుత్వ భద్రతా బలగాల సభ్యులు, అసద్‌తో అనుబంధ సాయుధ గ్రూపులకు చెందిన 148 మంది ఉగ్రవాదులు మరణించినట్టు పేర్కొంది. లటాకియా నగరం చుట్టూ ఉన్న పెద్ద ప్రాంతాల్లో విద్యుత్తు, తాగునీరు నిలిచిపోయినట్టు వివరించింది. అసద్‌ను అధికారం నుంచి తొలగించిన మూడు నెలల తర్వాత గురువారం ఈ ఘర్షణలు ప్రారంభమయ్యాయి. కొత్త ప్రభుత్వానికి ఇది సవాలుగా మారింది. అసద్ దళాలను తిప్పికొడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ దారుణ హింసకు 'వ్యక్తిగత చర్యలే' కారణమని ఆరోపించింది.*

## నిద్రమత్తులో చెట్టును ఢీకొన్న కారు గాయాలపాలైన భార్య భర్తలు



కొండపాక, మార్చి 09, తెలంగాణ పత్రిక): హైదరాబాద్ నుండి ధర్మపురి దేవాలయ దర్శనానికి వెళ్తున్న దంపతులు ప్రయాణిస్తున్న కారు నిద్రమత్తులో అదుపుతప్పి పడిపోవడంతో గాయాల పాలైన సంఘటన ఆదివారం ఉదయం రాజీవ్ రహదారి కొమురవెల్లి సమీపంలో చోటుచేసుకుంది. హైదరాబాద్ సనత్ నగర్ ప్రాంతం నుండి సందీప్ (36), అనిలా (32) ఇరువురు కలిసి ధర్మపురి దేవాలయ దర్శనానికి వెళ్తుండగా కొమురవెల్లి కామన్ దాటాక గౌరాయిపల్లి స్టేజి వద్ద వారి కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్నారు. ఈ ఘటనలో అనిల తీవ్రంగా గాయపడగా, సందీప్ స్వల్పంగా గాయపడ్డారు. నిద్రమత్తులో కారు నడపడం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక "108" సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మహేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిన బాధితులను "108" లోకి తరలించి వారికి అవసరమైన ప్రాథమిక చికిత్స అందిస్తు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం.

## పోరు కన్నా రాజీ మిన్న

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణా పత్రిక మార్చ్ 09:సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండలంలో 08-03-2025 జరిగిన నేషనల్ లోక్ అదాలత్ లో సుమారుగా 94 పెండింగ్ లో ఉన్న కేసులు రాజీకి పడ్డట్టు ఎస్ ఐ విట్టల్ చెప్పుకొచ్చారు. ఇందులో మూడు ఐ.పి.సి.కేసులు మరియు 44డ్రాంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నవి మరియు, 47 చిన్న చిన్న రాంగ్ పార్కింగ్ లాంటి చిన్న చిన్న కేసులు ఉన్నవి డ్రాంక్ అండ్ డ్రైవ్ కేసులుకి 1000 రూపాయల జరిమానా విదిస్తూ చిన్న కేసులులకి 10 రూపాయలు జరిమానా విధించి జోగిపేట కోర్ట్ జెడ్జి ధనలక్ష్మి ఇట్టి కేసులను కొట్టివేశారని వట్టిపల్లి ఎస్ ఐ విట్టల్ చెప్పుకొచ్చారు. ఎవరైనా కేసులు పెట్టికుని పోలీస్ స్టేషన్ల చుట్టూ కోర్టుల చుట్టూ తెరిగెకన్నా రజిపడి జీవతలు చక్కభార్చుకోవలని వట్టిపల్లి ఎస్.ఐ విట్టల్ ప్రజలకు సూచించారు పోరుకన్నా రాజీ మిన్న అనే అనే విదంగా ప్రజలు నడుచుకోవాలన్నారు

## రేగోడు మండలంలో జోరుగా బెల్టు దుకాణాలు. పట్టించుకోనని ఎక్సైజ్ అధికారులు స్థానిక పోలీసులు

(తెలంగాణ పత్రిక రేగోడు ఫిబ్రవరి 9) రేగోడు మండలంలో కిరాణా షాపు హొటల్లో విచ్చలవిడిగా ఉదయం సాయంత్రం అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. బెల్టు దుకాణాలలో ఒక క్వార్టర్ సీసా పైన ఎమ్మార్పీ ధర కంటే 30 నుండి 40 రూపాయలు అదనంగా దోచుకుంటున్నారు. దీంతో మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మండలంలో 20 నుండి 50 వరకు బెల్ట్ షాపులు ఉన్నట్టు సమాచారం. ప్రతిరోజు బెల్టు దుకాణాల్లో మద్యం దొరుకు తుంది. ఈ బెల్ట్ షాపులకు మద్యం అమ్ము కునేందుకు ఏలాంటి లైసెన్స్ లేకున్నప్పటికీ బెల్ట్ షాప్ నిర్వాహకులు మాత్రం మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్నారు. రేగోడు మండలంలో బెల్ట్ షాపులు ఉన్నాయ అన్న సంగతి. సంబంధిత అధికారులకు స్థానిక పోలీసులకు తెలుసో తెలియదో కానీ బెల్ట్ షాప్ లపై ఎందుకు కన్నెత్తి చూడడం లేదు అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు కానీ స్థానిక పోలీసులు కానీ బెల్ట్ షాపు లను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 76వ కార్యక్రమం



గజ్వేల్ టౌన్, మార్చి 09, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ భారత్ నగర్ లో నివాసం ఉంటున్న జక్కానితిన్ (22), వృత్తి కారు డ్రైవర్, డ్రైవర్ గా పనులు ముగించుకొని బైక్ పై సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా మోటర్ సైకిల్ డ్రైవింగ్ చేస్తు ఇతనిని ఢీకొట్టడం వల్ల మొఖానికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆర్వీఎం హాస్పిటల్ లో చేర్పించారు. అతనిది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం చెలిమి ఫౌండేషన్ 15000 రూపాయలు,"దోస్తాంకా గ్యారేజ్" మిత్రులు 5000 రూపాయలు మొత్తం కలిపి ఇరవై వేల రుపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా

తెలంగాణ పత్రిక మార్చ్ 09రాయికోడ్ మండల కేంద్రంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాలాజీ నర్సింలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప మాజీ జెడ్పిటిసి సుభాష్ పటేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు మొహమ్మద్ పత్తూర్ నాగన్న జ్ఞానేశ్వర్ పాండు వెంకటేష్ సంగమేష్ తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాలు

### - భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించిన చర్ల పోలీసులు నిషేధిత సీపీఐ మావోయిస్టులు తమ మనుగడ కోసమే దుశ్చర్యలకు పాల్పడుతున్నారు : ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్





చర్ల మార్చి 9 (తెలంగాణ పత్రిక) నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతరలను అమర్చుతూ వారి ప్రాణాలు కోల్పోయే విధంగా మూర?పు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యి, తన కుడి కాలును కోల్పోవడం జరిగిందన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్య చికిత్సలు చేయించారు. అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును ఎస్ పీ తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి, అకృత్యాలకు పాల్పడు తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే, నిషేధిత మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం రూ.2లక్షల ఆస్తి నష్టం

మార్చ్ 09 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో వంట గ్యాస్ లీకై అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తె లిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణనికి చెందిన మైలారం సిద్దిరాములు ఇంట్లో ఆడవారు ఆదివారం ఉదయం వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. మంటలు అంటుకున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దగ్గరలో ఉన్న నీళ్ళ ట్యాంకర్ సహాయం తో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తూ ఇంట్లో ఉండిపోయిన సిద్దిరాములు తల్లి,భార్య ను పోలీస్ సిబ్బంది బయటకు తీసుకు వచ్చారు. అనంతరం ప్రమాద స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను పూర్తిగా ఆర్పివేశారు



.అగ్ని ప్రమాదంలో ఇద్దరికీ స్వల్ప గాయాలు కాగా వారికి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదంలో అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని,దాదాపు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## దుద్దెడ, రాంపల్లిలలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కొండపాక, మార్చి 09, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కొండపాకలోని దుద్దెడలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు అధ్వర్యంలో రాంపల్లి, దుద్దెడ గ్రామాలలో సీసీ రోడ్ పనులు నర్సారెడ్డి ఆయా గ్రామస్తులు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంతుల నరేందర్, వర్కింగ్ ప్టెసిడెంట్ కోయడ వెంకటేశం, సుదర్శన్, పర్శరాములు కొమ్ము మల్లికార్జున్, పాక్స్ డైరెక్టర్ సురేందర్, పెద్దంకుల శ్రీకాంత్, కొండపాక సురేందర్, అంబటి రాజు అంజయ్య, సిద్దులు, వడ్లకొండ రాజు, నర్సింలు, మిద్దె సురేష్, ఆరెపల్లి శ్రీను, అంజయ్య, భాస్కర్, తిరుపతి రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, షంభయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్ ను ప్రశ్నించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

### పదిహేను నెలల కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ కు ఒరిగింది శూన్యం

గజ్వేల్ టౌన్, మార్చి 09,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో కేసిఆర్ ను ప్రశ్నించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా తో కలిసి ఆదివారం గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాట్లాడితే అధికారంలో ఉండి చేసేది చేతగాక కేసీఆర్ ను విమర్శించడం మూర?త్వమన్నారు. 2014కు ముందు దశాబ్దాల పాటు గజ్వేల్ నియోజకవర్గాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేరుకుపోయిన దశాబ్దాల సమస్యలను, మౌళిక అవసరాలకు శాశ్వత పరిస్కారం చూపిన దార్శనికుడు కేసీఆర్ అన్నారు. గజ్వేల్ ప్రజల చిరకాల వాంఛలైన రైల్వే లైన్, తాగునీరు, సాగునీరు, జిల్లా ఆసుపత్రి, ఎడ్యూకేషన్ హబ్, ఔటర్ రింగ్ రోడ్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం తాగడానికి నీళ్లిచ్చిన పాపాన పోలేదని, గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించి తాగునీళ్లతో పాటు సాగునీళ్లు అందించింది కేసీఆరేనని అన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు, తాగునీరు, సీసీ రోడ్లు, సామూహిక భవనాలు



ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మౌళిక వసతుల్ని కేసీఆర్ నిర్మించారని, ఏ గ్రామానికి వెళ్లినా మీకు కనబడతాయన్నారు. చేసిన గొప్ప కార్యక్రమాలన్నీ మరిచిపోయి అక్కడక్కడ కోర్టు కేసులతో చిన్న చిన్న కారణాలతో మిగిలిపోయిన 5-10శాతం పనులను చూపించి కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట నిర్వాసితుల పట్ల కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేనివిధంగా గజ్వేల్ పట్టణంలో ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం చేసినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు మిగిలిపోయాయని ముస్లిం స్మశాన వాటికకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులదని అన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మాజీ కౌన్సిలర్లు బొగ్గుల చందు, మర్కంటి కనకయ్య, మామిడి శ్రీధర్, చీరాల మల్లేశం నాయకులు రమేష్ గౌడ్, ఉమర్, నిజామోద్దీన్, శివ కుమార్, హనుమంత రెడ్డి, అక్రమ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యే -ఎంపీ ల సమావేశం

హైదరాబాద్ : ఈ నెల 12నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆదివారం సమావేశమైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.... ఈ భేటీలో అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కావాల్సిన అభివృద్ధి, సంక్షేమ అంశాలపై చర్చించారు.



## మాజీ జెడ్పీటీసీ కొత్త పల్లీ శారదా భాస్కర్ రెడ్డి గార్ల 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 9)జహీరాబాద్ పట్టణం లోని ఎస్ వి కన్వెన్షన్ లో శనివారం రాత్రి జరిగిన న్యాల్కల్ మండల మాజీ జెడ్పీటీసీ కొత్త పల్లీ శారదా భాస్కర్ రెడ్డి గార్ల '25' వ వివాహ వార్షి కోత్సవ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ వారితో పాటు నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ పి నర్సింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు మాజీ యం పి పిలు మాజీ యం పి టి సిలు మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీ ఎస్సీ సిడీసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 9)జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంఘంమండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపం లో లో ఈరోజు జరిగిన ఈదులపల్లి గ్రామం మల్కాపురం శరణయ్య మనవరాలు సంఘమేశ్వర్ కుమార్తె వివాహా వేడుకల్లో టీజీఎస్సి సి డి సి మాజీ చెర్మెన్ వై నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ వివాహా వేడుకల్లో డీసీఎంఎస్ చెర్మెన్ యం శివకుమార్ మాజీ సర్పంచ్ లు శంకర్ శేఖర్ పాటిల్ నాయకులు జినర్సింలు శేఖర్ నాగన్న పాటిల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



రాయికోడ్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 9) రాయికోడ్ మండల కేంద్రంలోని ఆదివారం రోజు జరిగిన వివాహా వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ వివాహా వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కుటుంబ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ బాసిత్ పటేల్ నాయకులు జ్ఞానేశ్వర్ పాండు నాగన్న మనీల్ తదితరులు పాల్గొన్నారు

## నేడు సిద్దిపేట కలెక్టరేట్లో ప్రజావాణి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ పత్రిక): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినందున ఈ నెల 10న సోమవారం యదావిధిగా సిద్దిపేట కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు తెలిపారు.

## మెదక్ జిల్లాలో అంతుచిక్కని వ్యాధితో 10వేల కోళ్లు మృతి

మెదక్ జిల్లా మార్చ్ 09:మెదక్ జిల్లా చిన్నశంక రంపేట మండలంలోని గ్రామాల్లో శనివారం సాయంత్రం 10 వేల కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృతి చెందాయి. గవ్వపల్లి, జంగరాయి గ్రామాల్లోని కోళ్ల ఫాంలలో కళ్ల ఎదుటే వ్యాధికి గురైన కోళ్లు మృతి చెందడంతో ఫాంల యజమానులు కన్నీటి పర్యంతమయ్యారు. వైరస్ సోకడంతో వారం రోజుల నుంచి భారీ సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయని వాటి పోషణదారులు సంగెం జనార్ధన్, ఆరె యాదగిరి, మినిపూరి భూపాల్‌రెడ్డి వాపోయారు.కాగా మృతి చెందిన కోళ్లను భూమిలో పూడ్చేశారు. రూ.లక్షల్లో నష్టం వాటిల్లిం దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



# సంపాదకీయం

## రష్యా గ్యాస్ రవాణా నిలిపివేత!

మరి కొద్ది వారాల్లో ఉక్రెయిన్-రష్యా సంక్షోభం నాలుగో సంవత్సరంలో ప్రవేశించనుంది. ఒప్పంద గడువు ముగియటంతో తూర్పు ఐరోపా దేశాలకు సరఫరా అవుతున్న రష్యా సహజవాయువును తమ భూభాగంలోని పైప్‌లైన్ నుంచి జనవరి ఒకటి నుంచి నిలివి వేస్తున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. ఒప్పంద పునరుద్ధరణ సంప్రదింపులకు ససేమిరా అంది. ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైన దిగా వర్ణించింది. ఈ చర్య ద్వారా రష్యాను ఆర్థికంగా దెబ్బ తీసి, పోరు నిలిపివేసేందుకు ఒత్తిడికి పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇప్పటికే అనేక ఐరోపా దేశాలు ఆంక్షల అమల్లో భాగంగా రష్యా నుంచి గ్యాస్ కొనుగోళ్లు నిలిపివేసిన సంగతి తెలిసిందే. చట్టపరంగా లేదా సాంకేతికంగా చేయగలిగిందేమీ లేదని రష్యా పేర్కొన్నది. ఈ పరిణామంతో ఇప్పటికే గణనీయంగా పడిపోయిన ఎగుమతులు మరింతగా తగ్గనున్నాయి. దీని వలన రష్యాకు జరిగే నష్టం కంటే గ్యాస్ దిగుమతి చేసుకొనే దేశాల మీద ఆర్థిక భారం పడనుందని విశ్లేషణలు వెలువడ్డాయి. మూడు సంవత్సరాలుగా పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరోపైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు.తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు. మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగా నాలుగు వేల చదరపు కిలోమీటర్లలో చొచ్చుకు పోయింది. ప్రారంభంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా వేగాన్ని తగ్గించి మెల్లమెల్లగా ముందుకు పోతున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్నది. గతేడాది ఎదురు దాడులకు దిగిన ఉక్రెయిన్ తన సరిహద్దు సమీపంలోని రష్యాలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించి అక్కడే తిష్టవేసింది. మూడు సంవత్సరాల రష్యా దాడులకు కొత్త సంవత్సరంలో స్వస్తి పలుకుతామని, ఈ ఏడాది తమదే అని జెలెన్‌స్కీ నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నాడు. ఈ పోరులో అమెరికా తమవెంటే ఉ ందన్నాడు. తమ భూభాగం నుంచి గ్యాస్ రవాణా నిలిపివేత రష్యాకు అతి పెద్ద ఓటమి అన్నాడు. నూతన సంవత్సరంలో పరిస్థితి నాటకీయంగా మారిపోతుందని పుతిన్ వార్షిక విలేకర్ల సమావేశంలో చెప్పాడు. మూడేళ్ల పోరులో పది లక్షల మంది మరణిం చటం లేదా గాయపడినట్లు, ఉక్రెయిన్ ఓటమి బాటలో ఉన్నట్లు బిబిసి పేర్కొన్నది. ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన మీద సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే పైకి ఏం మాట్లాడినప్పటికీ విశ్వసనీయత లేని ట్రంప్ మాటలను ఎవరూ పెద్దగా పట్టించుకోవటం లేదు. తొలి విడత అధికారానికి వచ్చినపుడు నాటో ఏర్పాటుతో లబ్ధి పొందుతున్నది ఐరోపా కాగా దాని కోసం తామెందుకు ఖర్చు పెట్టాలంటూ ట్రంప్ మాట్లాడిన సంగతి తెలిసిందే. ట్రంప్ తీరుతో గడచిన నాలుగు సంవత్సరాలుగా అనేక దేశాలు నాటో కూటమితో పాటు తమ మిలిటరీ బడ్జెట్‌లను కూడా గణనీయంగా పెంచాయి. ఉక్రెయిన్ పోరులో ఉక్రెయిన్ ఓడిపోతే ఐరోపా దేశాలకు రష్యా నుంచి ముప్పు పెరుగుతుందని అమెరికా భయపెడుతోంది. పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరోపైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు.తాను అధికారా నికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు.మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగాఅయితే అవగాహనకు విరుద్ధంగా ఉక్రెయిన్‌కు నాటో తీర్థమిచ్చి తమ ముంగిట్లోకి ముప్పు తెస్తున్నారనే కారణంతోనే అడ్డుకొనేందుకు పుతిన్ సర్కార్ మిలిటరీ చర్యకు పూనుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ పైకి ఏమి చెప్పినప్పటికీ నాటో రంగం నుంచి అమెరికా తగ్గి ఐరోపాను స్వతంత్రంగా పని చేయనివ్వటం కలలో మాట. పశ్చిమ దేశాలను ఎదుర్కొనేందుకు రష్యా-చైనా మరింత సన్నిహితం అవుతున్నాయి. ఈ పూర్వ రంగంలో ట్రంప్ యంత్రాంగం అదిరించి బెదిరించి ఐరోపాను తమ పరిధిలో ఉంచుకుంటుంది తప్ప వదలి వేసే అవకాశమే లేదు.

# మహిళల హక్కులకై పోరాడుదాం.!

### - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ పత్రిక): 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ మరియు అమానవీయ పని పరిస్థితులకు సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా మరియు తమకూ ఓటు హక్కు కావాలనే డిమాండుతో మహిళా కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. సిద్దిపేటలోని కార్మిక కర్షక భవనంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవంలో పద్మశ్రీ అట్లాడుతూ జర్మన్ విప్లవకారిణి, సోషలిస్ట్ నాయకురాలు క్లారా జెట్కిన్ ప్రతిపాదన ప్రకారం ఆగస్టు 1910లో డెన్మార్క్లోని కోపెన్హాగన్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ ఉమెన్స్ కాన్ఫరెన్స్లో మార్చి 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయమైందన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి దీనిని అధికారికంగా గుర్తించటంతో, అప్పటినుండి భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందని అన్నారు. మహిళలకు సమానత్వం, న్యాయం, దోపిడీ, వివక్ష మరియు హింస లేని జీవితం లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతున్నది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క సోషలిస్ట్ వర్గ దృక్పథాన్ని మరుగునపరచి, వ్యాపార సంస్కృతి పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో మహిళలు చాలా దారుణమైన పరిస్థితుల మధ్య మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. మహిళలపై, ముఖ్యంగా శ్రామిక మహిళల హక్కులపై వివక్ష , దాడులు విపరీతంగా పెరిగాయి. దేశంలో దాదాపు డెబ్బై శాతం మంది మహిళలు నిరుద్యోగులు ప్రమాదకరమైన స్వభావం కలిగిన పనుల్లో ఎక్కువగా పని చేస్తున్నారన్నారు. దీంతోపాటు ఎటువంటి వేతనాలు చెల్లించని పనులలో మహిళల వాటా పెరుగుతోందని... అంగన్వాడి, అశా, మధ్యాహ్న బోజనం, జాతీయ ఆరోగ్య మిషన్, ఐకెపి, పట్టణ ఆర్పీ లు మొదలైన కేంద్ర పథకాలలో పనిచేసే కార్మికులలో అత్యధికులు మహిళలే అని చెప్పారు. వీరిని బిజెపి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించట్లేదని... కనీస వేతనాలు అమలు చెయ్యట్లేదు... గౌరవ వేతనం, పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు చట్టపరమైన హక్కులపై సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని తెలిపారు. భారతీయ మహిళల్లో 45 శాతం మంది పిల్లల, వృద్ధుల సంరక్షణ కారణంగా ఎటువంటి జీతభత్యం లేని పనిలో రోజుకు ఆరు గంటలు చ్చిస్తున్నారని లెక్కలు చెప్పుతున్నాయని... స్థూల జాతీయ ఉ త్పత్తి (జిడిపి)లో మహిళల కుటుంబ పని విలువ సంవత్సరానికి రూ. 22 లక్షల “ ఈ స్థితిలో గృహిణిగా మహిళలు చేస్తున్న పనిని ప్రభుత్వం గుర్తించాలని సిఐటియు చాలాకాలం నుండి డిమాండ్ చేస్తోందన్నారు. ఆహారం, ఆరోగ్యం, విద్య మొదలైన బాధ్యతల నుండి ప్రభుత్వం తప్పుకోవడం వల్ల మహిళా ఆరోగ్య జీవన దిస్థితులపైన ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. దేశంలో పనిప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, వేతన అసమానతలు ప్రపంచంలో కన్నా అత్యధికంగా ఉన్నాయి. పురుషులతో సమానంగా పనిచేస్తున్నా వారి వేతనాలలో 40శాతం మాత్రమే పొందుతున్నారు. వివిధ రంగాలలో ఉద్యోగాలు, ప్రమోషన్లలో మహిళలకు లింగ వివక్ష ఎక్కువగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం సంఘటిత రంగంలో సకాలంలో వేతనాలు పొందుతున్న మహిళల్లో 31శాతం మాత్రమే ప్రసూతి ప్రయోజనం పొందుతున్నారన్నారు. అసంఘటితరంగ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని... మహిళా ఉద్యోగుల పిల్లలకు పాలు ఇచ్చేందుకు సమయం ఇవ్వబడదని... మహిళా కార్మికులకు లేదా బాలికలకు (విద్యార్థినులు) రుతుక్రమ యంలో సెలవులు ఇవ్వాలనే నిబంధన లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘమైన పని గంటలు, కష్టతరమైన టార్గెట్ల మూలంగా ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల . పని, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత లేకుండా రోజుకు 24 గంటలపని చేయించుకోవటానికి మహిళలచేత రాత్రి షిఫ్టులో పనిచేయించే క్రమంలో వారికి భద్రతా, సురక్షిత ప్రయాణ ఏర్పాట్లు కల్పించాలనే చట్టాలు. నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.




సమాన వేతనం, ప్రసూతి ప్రయోజనాల అమలులో తీవ్ర లోపం ఎక్కువగా జరుగుతున్నది.. లేబర్ కోడ్లు అమలైతే కనుక కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయన్నారు. భారతదేశంలో మహిళలు మరియు పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయిలో ఉంది. సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం నమోదవుతోంది. వారిలో 15 శాతం మైనర్లు ఉ న్నారు. 2022లో మన దేశంలో గంటకు మహిళలపై నేరాలపై 51 ఎఫ్ఆర్లు నమోదయ్యాయని... పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పిఓఎసాహెచ్) 2013లో ఆమోదించినప్పటికీ, ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వరంగ సంస్థలలో కూడా అంతర్గత ఫిర్యాదు కమిటీలు అన్నిచోట్ల ఏర్పడలేదు. 2023లో పని ప్రదేశాలలో లైంగిక వేధింపులలో 31శాతం గణనీయంగా పెరిగాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే మహిళలు కూడా లైంగిక వేధింపులు, హింసను ఎదుర్కొంటున్నారని మూడింట ఒక వంతు మంది మహిళలు గృహ హింసకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలు మహిళల పట్ల ద్వేషాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, కోశాధికారి గొద్దుబర్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తునికి మహేష్, సభద్ర, మనోహరి, కల్పన,సుధారాణి, లక్మి, సంధ్యారాని, మమత, కృష్ణవేణి, పావని ఫాతిమా,వరకుమారి,రజని తదితరులు పాల్గొన్నారు.

### చిన్ననాగారంలో పోలీసులు విచారణ.

## నిమ్మకాయలు చీటీల విషయమై ఆరా





(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 9: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న నాగారంలోని ముత్యాలమ్మ దేవస్థానం పరిసర వీధి లోని కొన్ని ఇళ్ళ ముందు నిమ్మకాయలు, అసభ్య పదజాలంతో కూడిన చీటీలు గుర్తుతెలియని వ్యక్తులు కొన్ని రోజులుగా వేస్తున్నారు. ఈ విషయమై నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం విచారణ చేపట్టారు.సంబంధిత ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు.కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎటు నుంచి వచ్చి పడుతున్నాయో ఆరా తీశారు. సంబంధిత చీటీలను చూశారు.

గ్రామస్తులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.దుండగులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. నిమ్మకాయలతో మూఢనమ్మకాలు ప్రేరేపించి చీటీలపై అసభ్య పదజాలాన్ని రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రఘు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10 రోజులుగా మృత్యుతో పోరాడిన గీతన్న చికిత్స పొందుతూ రవీందర్ గౌడ్ కన్నుమూత

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు: తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయా ల పాలై చికిత్స పొందుతూ 10 రోజులుగా మృత్యువుతో పోరాడి చివరకు ఓడి అసువులు బాసిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గీత కార్మికులు రావుల రవీందర్ గౌడ్ (57) తన వృత్తిలో భాగంగా తాడిచెట్టును కల్లు తీయడానికి యధావిధిగా ఫిబ్రవరి 28 న,తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి.అదే రోజు వరంగల్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి అక్కడి నుంచి హైదరాబాదు లోని హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం కన్నుమూశాడు. రవీందర్ గౌడ్ కుమారుడు సంపత్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొా ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య స్వరూప



కూతురు స్వప్న కుమారుడు సంపత్ ఉన్నారు. గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వెంకట రాములు, మాజీ సర్పంచిలు,ఎంపీటీసీలు బొమ్మెర అశోక్ గౌడ్,ఎల్ల గౌడ్,బండారు మల్లయ్య, తదితరులు పార్థివదేహానికి నివాళు లర్పించారు.గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఇనుగుర్తి వాలీబాల్ క్రీడా దిగ్గజం'మురళి' రాష్ట్ర పోలీస్ టీం కు 3వ,మారు కోచ్ గా ఎంపిక.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 9: వాలీబాల్ క్రీడకు పుట్టినిల్లు వంటి మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన ఆ క్రీడా దిగ్గజం ఓరుగంటి మురళి రాష్ట్ర పోలీస్ వాలీబాల్ టీంకు వరుసగా 3 వ,సారి ఎంపికై హ్యాట్రిక్ సాధించాడు. 2023 సం.లో పంజాబ్, 2024 నాగపూర్ ప్రస్తుత 2025 హర్యానా రాష్ట్రంలోని మదుభన్ లో ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ క్రీడలో రాష్ట్ర టీం పాల్గొననున్నందున దీనికి మురళి కోచ్ గా ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్ టీమ్ లో క్రీడా కారుడిగా ఉంటూ అదే టీమ్ కు కోచ్ గా మూడు మార్లు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన క్రీడా గురువులు కన్న సాంబయ్య, సట్ల బిక్షం(వాలీబాల్) స్వర్గీయ కందునూరి కొమురయ్య ల ప్రోత్సాహం వారి శిక్షణ వల్లనే కోచ్ స్థాయికి ఎదిగినట్లు తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇనుగుర్తి తో పాటు పరిసర గ్రామాల ప్రజలు మురళి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## దివ్యాంగ ఫించన్లపై సర్వేలు.. పరీక్షలు

విశాఖపట్టణం: కూటమి ప్రభుత్వం పింఛన్లపైఫోకస్ చేసింది. ప్రభుత్వం 14రకాల సామాజిక పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసి ందే. తాము అధికారంలోకి వస్తే 3000 రూపాయల పింఛన్ మొత్తా న్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అందించారు. మూడు నెలల బకాయి తో పాటు చెల్లించారు. మరోవైపు కొత్త పింఛన్ల జారీకి సంబంధించి ప్రక్రియ ప్రారంభించారు. అయితే ఇప్పటికే అందిస్తున్న పింఛన్లలో భారీగా బోగస్ ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వికలాంగుల పింఛన్లకు సంబంధించి చాలా రకాల అనుమానాలు ఉన్నాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వికలాంగ పింఛన్లు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. దానిపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. బోగస్ పింఛన్లు తొలగించి కొత్త వాటిని అందిం చేందుకు కసరత్తు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 18లక్షల కు సంబంధిం చి దివ్యాంగ పిం ఛన్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఇందులో చాలా మంది తప్పుడు వైకల్య ధ్రువపత్రాలు

## కండక్టర్ రవీందర్ కు జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారం

### బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 09 ( తెలంగాణ పత్రిక ):కండక్టర్ రవీందర్ కు జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారం... రవీందర్ సేవలు ఆదర్శప్రాయం.... మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు.. తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్పట్టణానికి చెందిన సామాజికవేత్త, టి జి ఎస్ ఆర్ టి సి, అరుకాల రవీందర్ కండక్టర్ గా పనిచేస్తున్న రవీందర్ సామాజిక సేవలను గుర్తించి.. వీరిని మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ పక్షాన జాతీయస్థాయి ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపిక చేసి... ఈ యొక్క పురస్కారాన్ని తన పదవి విరమణ సందర్భమును పురస్కరించుకొని ఆదివారం రాంపూర్ లోని




న్యూ శ్రీనగర్ కాలనీ టు తన నివాస ఆవరణ పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా ఈ పురస్కారాన్ని సామాజికవేత్త అరుకాల రవీందర్ వారి ధర్మపత్ని కవిత కు పట్టు శాలువా కప్పి, బొకేను జ్ఞాపికను అందజేసి, జాతీయస్థాయి ఉత్తమ సేవ పురస్కారంతో ఆ సంస్థ వ్యవస్థాపకులు ప్రజాకవి రచయిత తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ... సామాజికవేత్తగా తన వంతు సహాయాన్ని ఎందరికో అందజేశారు. అన్యాయాన్ని సహించక, ధైర్య సాహసాలతో అవినీతిని ఎదిరించే దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకు సాగుతూ, నీతి నిజాయితీగా బ్రతికే ఒక వ్యక్తిగా శక్తిగా తన పాత్రను పోషించడం గర్వించదగ్గ విషయం అన్నారు.. వృత్తిపరంగా ఆర్టీసీ కండక్టర్గా ఎన్నో సేవలు అందించి వారి పాత్రను పరిపూర్ణంగా పోషించి అందరితో కలిసి మెలిసి ఉండటమే తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న రవీందర్ సేవలు ఆదర్శప్రాయం అన్నారు.. వృత్తి ప్రవృత్తిలో తన వంతు పాత్రను సమర్థవంతంగా, సంపూర్ణంగా ప్రదర్శించి తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ విధంగా నిస్వార్థభావంతో ప్రతి ఒక్కరూ సేవా బావ నిలవరుచుకొని మంచి మనిషిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవుల పరిరక్షణ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీపాల్ గౌడ్, సభ్యులు దేశబోయిన రవీందర్, సురేందర్ శంకర్ కోటి భూమయ్య విశ్రాంత ఉద్యోగస్తులు విద్యావేత్తలు పలువురు ఆర్టీసీ ఉ ద్యోగస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో ఆర్ఆర్ఆర్ రెడీ...

హైదరాబాద్: హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు గేమ్ ఛేంజర్ అయితే.. రీజినల్ రింగుం రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో ఇప్పటికే ఉత్తర భాగానికి సంబంధించి టెండర్ల పక్రియ మె?దలైంది. ఇక రీజినల్ రింగు రోడ్డు చుట్టూ రీజినల్ రింగు రైల్ నిర్మించాలని రేవంత్ సర్కారు కోరుతోంది. హైదరాబాద్ రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానంగా రీజినల్ రింగు రైల్వే లైనును మంజూరు చేసి త్వరతగతిన పూర్తి చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు.కాగా, గతంలోనే రీజినల్ రింగు రైలుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. రీజినల్ రింగు రైలు మంజూరుకు కేంద్రం రెడీగా ఉందని పలు సందర్భాల్లో వెల్లడించారు. కొత్తగా నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డుకు అవతల దీన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. తాజాగా.. రీజినల్ రింగు రైలుకు సంబంధించిన ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తి అయింది. దాని అలైన్‌మెంట్, డీపీఆర్ తయారీపై రైల్వేశాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ ఏడాది జూన్ నాటికి డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు సమర్పించనున్నట్లు సమాచారం. రీజినల్ రింగు రైల్ ఫైనల్ లొకేషన్ సర్వే కోసం

## ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు

# స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలి

### - ఎస్సీ రైతుల సాగు భూములకు, మూడు భూములకు కాంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ - షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ పరిధిలోని. ఈనెల 12 నుండి తెలంగాణ రాష్ట్ర వేసవి అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధిపై ప్రస్తావించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో సమావేశం జరిగింది. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్యలపై చర్చించినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు స్థానిక రిజర్వేషన్ జెడ్పీటీసీ,ఎంపీటీసీ వార్డు సభ్యుల రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్సీ రైతుల సాగు భూములకు,పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని,స్థానిక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలను ఎస్సీ కులాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని రిలే నిరాహార దీక్ష ఈనెల 17 -18-తేదీలలో తలపెట్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌకులో ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల ధర్మ పోరాట దీక్ష ను ఎస్సీ కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. షెడ్యూల్ కులాల హక్కుల




పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు కొమ్ము శ్రీరామ్, కొత్తగూడెం మాజీ జెడ్పిటిసి పరంజ్యోతి,దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నడ్డి రవికుమార్,మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి,తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మోదుగ జోగారావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కండె రాములు,దాసరి యాకయ్య,ఎనగంటి శ్రీనివాస్,శివ,కండే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ జరిగే వరకు

# ఉద్యోగ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలి

### - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం - ముఖ్య అతిథిగా పాల్గొన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,దాసరి శ్రీనివాస్ మాదిగ,

కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ నందు ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని నిరసన కార్యక్రమం. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, కొత్తగూడెం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల గురునాథ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ వంగూరు రామ్మూర్తి మాదిగ పుల్లురి కుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా విద్యార్థి విభాగం దాసరి సారధి మాదిగ జై శ్రీను మాదిగ లు మాట్లాడుతూ. ....గౌరవ పద్మశ్రీ కృష్ణ మాది పిలుపులో భాగంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ తో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ



కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటంతో మా జాతి ప్రజలు మరోసారి మోసాని గురవుతారని, ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఫలితం రాబోతున్న సమయంలో, వర్గీకరణ లేకుండా ఉద్యోగ పోటీ పరీక్ష ఫలితాల ప్రకటనలు జరిగితే, మాదిగలే కాదు, ఇతర కులాలు కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వర్గీకరణ అయ్యేంత వరకు అన్ని పోటీ పరీక్ష ఫలితాలు నిలిపేయాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి నాయకులు సలిగంటి బాబన్న మాదిగ మంద సంజీవరావు మాదిగ అంకుష్ మాదిగ యాకయ్య మాదిగ కొంకటి కృష్ణ మాదిగ అశోక్ కుమార్ మాదిగ కనుకుంట్ల రాజు మాదిగ రొట్ట రమేష్ మాదిగ నరసాపురం వెంకట్ మాదిగ జీడి రామచంద్ర మాదిగ వెంకట్ రాజు పవన్ మోషే శివ నవీన్ నవీన్ సంతు యాకుబ్ నిరంజన్ మరియు బాలకృష్ణ రమేష్ లాల్ మరియు కళ్యాణ్ పాల్గొన్నారు

## పాల్వంచలో స్పైసీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణంలో పాపోలు నాగేశ్వరరావు (స్పైసీ నాగేశ్వరరావు) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్పైసీ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభించిన సందర్భంగా,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నిర్వాహకులు సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్పైసీ రెస్టారెంట్,గతంలో మంచి పేరుతో వుందని, మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలనీ ఆకాంక్షిస్తూ,,కొత్వాల స్పైసీ నాగేశ్వరరావు ను అభినందించారు,ఈ కార్యక్రమంలో,తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య, పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, నాదెండ్ల రంగయ్య, దొప్పలపూడి సురేష్ బాబు, సునీల్ రెడ్డి, గడ్డం రాంబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కారడవిలో ఉన్న గ్రామాలకు అభివృద్ధి జరగాలి

### గ్రామాల ప్రజలకు రైతులకు ప్రధానమైన సమస్య త్రీఫేస్ కరెంటు లైన్& రహదారికి మోక్షం ఎప్పుడో

(తెలంగాణ పత్రిక). మార్చి 9: ఆళ్లపల్లి మండలం: మండలంలోని అడవి రామవరం గ్రామంలో 40 కుటుంబాలకు పెద్ద వెంకటాపురం 90 కుటుంబాలకు సింగారం గ్రామంలో 50 కుటుంబాలకు త్రీఫేస్ కరెంటు లైన్ లేక వీరి కుటుంబాలను పోషించుకోవడానికి వ్యవసాయంపై ఆధా రపడి ఉండేవారు పంట పొలాల దగ్గర బోర్లు ఉన్న వరుణ దేవుడు కరుణిస్తే కాని పంటలు పండే పరిస్థితి లేదు అడవి రామవరం,పెద్ద వెంకటాపురం,సింగారం గ్రామానికి త్రీఫేస్ కరెంటు సాంక్షన్ అయ్యి ఉన్న కరెంటు లైన్ కు స్తంభాలు వేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారని వ్యవసాయంపై ఆధారపడి జీవన సాధిస్తున్న గ్రామాల ప్రజలపై ఫారెస్ట్ అధికారులు కక్ష కడుతున్నారని ప్రజలు బోరున విలపిస్తున్నారు వీరి మొర ఆలకించేది ఎవరు వీరి సమస్యలను పట్టించుకునేది ఎవరు కార్ అడవిలో ఉన్నందుకా అభివృద్ధికి దూరం పెట్టేది మా గ్రామాలకి ప్రతి ఒక్క అధికారి వచ్చి పోవడమే తప్ప అభివృద్ధికి సహాయపడే వారే లేరు గ్రామాలకు కరెంటు లైన్ కు సాంక్షన్ అయ్యి వచ్చిన స్తంభాలను వేయించకుండా రోడ్లని పోయకుండా అడ్డుపడుతున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు

ఈ సమస్యకు పరిష్కారం ఎక్కడ మా ప్రధానమైన సమస్యలను పెడచెవున పెట్టి చేతులు దులుపుకుంటున్న అధికారులు ఏ శాఖ అధికారులు మాకు





న్యాయం చేసేది ఎవరు ఈ సమస్యకు పరిష్కారం చేసే అధికారి ప్రతి గ్రామానికి త్రీఫేస్ కరెంటు రోడ్ల తో అభివృద్ధిలో ముందుకు పోతున్నాయని మా గ్రామాలలో మాత్రం త్రీఫేర్స్ కరెంటు లేక రోడ్లు లేక సాంక్షన్ అయి వచ్చిన వాటిని చేయించ కుండా అభివృద్ధిలో కుంటుపడుతున్నదని అడవి రామవరం,పెద్ద వెంకటా పురం సింగారం,ప్రజలు తెలియజేశారు ఇప్పుడైనా మండల అధికారులు జిల్లా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామాల ప్రజల సమ స్యలను పరిష్కరించాలని గ్రామస్తులు వ్యవసాయ రైతులు కోరుకుంటున్నారు.

## పేద ప్రజల బాగోగుల కోసం

# నిరంతర శ్రామికుడు కాసాని

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండల కేంద్రం లో ప్రజానాయకుడు, సిపిఎం, రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సంస్మరణ సభను, ఆదివారం నిర్వహించారు. ఈ సభలో,కొత్వాల,మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న,అయిలయ్య అమరజీవి, అని అన్నారు. తానూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ పోరాటాలు చేసి ఆయన అమరుడు అయ్యాడని కొత్వాల, అన్నారు. ఈ సందర్భంగా,కొత్వాల,తోపాటు కాంగ్రెస్ నాయకులు,కాసాని, చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో,సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకుల




తోపాటు కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కాసాన్ ఐలయ్య కు నివాళులర్పిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం







భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 09మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈరోజు సుజాతనగర్ మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ నేత కాసాని ఐ లయ్య మరణం ఈ ప్రాంత ప్రజానీకానికి తీరని లోటు అని ఆయన సాస్మరణ సభకు సభాధ్యక్షులుగా వీర్ల రమేష్ పేర్కొన్నారు మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోతినేని సుదర్శన్, మరియు అన్నవరపు కనకయ్య సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు,అన్నవరం సత్యనారాయణ కున్సోద్ ధర్మ సొసైటీ మండే వీర హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాతి శ్రీనివాస్ రావు పసుపులేటి వీరబాబు సిద్ధల రవి తదితరులు పాల్గొని కామ్రేడ్ ఐలయ్య సేవల్ని కొనియాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మాణం ఉండాలని ప్రభుత్వంతో అనేకమార్లు భూ పోరాటాలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పిచ్చిన నేతగా మరియు ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయ రిత్యా నీటి సదుపాయం కోసం దుమ్ముగూడెం ప్రాజెక్టుని ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేసినట్టుగా వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగడం కోసం, గొర్రెల మేకల పెంపకం సంఘం ద్వారా అనేక పోరాటాల నిర్వహించారని తన భార్య అయిన కాసాని లక్ష్మి ని కూడా ప్రజా పోరాటాలలో నిమగ్నం చేశారని పలువురు నేతలు పేర్కొన్నారు

## మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ రోడ్డులో డాక్టర్ కొల్లిశెట్టి.నరేష్ సోదరుడు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు విక్రయపరుస్తూ , సేవాధృక్పథంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనలన్నారు. మెడికల్ షాపు యజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ షాపు యాజమాన్యం శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్లాల్, రమణ,డాక్టర్ రమేష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రజా నాయకుడు ఐలయ్య

### మా బంధం విడదీయరానిదికాసాని ఐలయ్య సంస్మరణ సభలో..

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు

అమరజీవి కాసాని ఐలయ్య ఉత్తమ కమ్యూనిస్టు ఉత్తమ ప్రజా నాయకుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కూనంనేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య నిరంతరం కృషి చేశారని మాస్ లీడర్ గా ప్రజల తరఫున పోరాడే నిజమైన నాయకుడిగా కాసాని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. సిపిఎం సిపిఐ మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో కాసాని ఐలయ్య ఎప్పుడు రాజీ పడలేదని గుర్తు చేశారు వామపక్ష ఐక్యత కృషి చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడం కోసం తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా ఒకవైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కుతుంటే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సిపిఐ గెలుపు కోసం వామపక్ష ఐక్యత కోసం సిపిఎం నాయకుడిగా కాసాని ఐలయ్య చేసిన కృషి మరవలేనితోని పేర్కొన్నారు.




# ఆదర్శ కమ్యూనిస్టు ఐలయ్య

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని

అమరజీవి కాసాని ఐలయ్య ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటాడు అంటే కాసాని ఐలయ్యలాగా ఉంటాడని చెప్పుకోవచ్చు అని తమ్మినేని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని ఐలయ్య అనేక రకాల ఆటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగాడని పేర్కొన్నారు. నేడు దేశంలో మితవాద మతోన్మాద రాజకీయాలు ఆధిపత్యంలో ఉన్నాయని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచే యటంకోసం కోసం బిజెపి మతాన్ని పావులాగా వాడుకుంటుందని పేర్కొన్నారు. మతానికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే మతోన్మాద చర్యలకు మాత్రమే సిపిఎం వ్యతిరేకమని తమ్మినేని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య ఆశయాలను సాధించటం అంటే సామ్యవాద సమాజాన్ని తీసుకురావడం కోసం బలమైన వర్గ పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.



# టికెట్ నాది-గెలుపు నాది

## పాల్వంచ జడ్పీటిసి బరిలో యువ కెరటంగద్దల రమేష్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. మారుమూల గ్రామమైన దంతల బోరు గ్రామపంచాయతీ నుంచి గ్రామస్థాయి నుంచి, మండలం,జిల్లా, రాష్ట్ర, ముఖ్యమంత్రి వరకు పరిచయలు ఉన్న వ్యక్తిని నేను.పాల్వంచ మండలం అభివృద్ధి నాతోనే సాధ్యపడుతుంది. జడ్పీటిసిగా గెలిచిన తరువాత మండల పరిధిలోని చేపట్టే కార్యక్రమాలు గ్రామాలు నుంచి ప్రజలు ఆఫీసుకి వస్తే జడ్పీటిసి కుర్చీలో కూర్చోబెట్టి వారి సమస్యలు నేను నులుచొని వింటాను వారికి న్యాయం చేసి పంపిస్తాను మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీలలో6నెలల్లో బెల్ట్ షాపులు ఎక్కడ లేకుండా చేస్తా జడ్పీటిసి కి వచ్చే ప్రతి నెల గౌరవ వేతనం ఎస్సీ,ఎస్టీ పిల్లలకు చదువుల కొరకు ఆర్థిక సహాయంగా ఇస్తాను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అధికారులతో మాట్లాడి దగ్గరుండి చేపిస్తాను 36 గ్రామపంచాయతీ ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇస్తా పైనున్న హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోయినా కానీ సంవత్సరంలోపు రాజీనామా చేసి ప్రజల క్షమాపణ కోరుతా.... మండల పరిధిలోని త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ఈసారి పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ జడ్పీటిసిగా పోటీ చేయబోతున్నట్లుగా తెలిపినారు, ఈ మేరకై గద్దల రమేష్ ఆదివారం మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా పార్టీ కోసం పనిచేసిన నాకు అధిష్టానం గుర్తించి జడ్పీటిసి టికెట్ ఇవ్వాలని గద్దల రమేష్ కోరినారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టిన గాని ఎదుర్కొని నిలబడి పార్టీ కోసం పనిచేసిన అని తెలిపినారు, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని కి మండల ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా మండల పరిధిలోని మండల సభ్యత్వం ఇన్చార్జిగా తీసుకొని జిల్లాలోని పాల్వంచ రూరల్ పరిధిలోని అత్యధికంగా 15వేలపైగా సభ్యత్వాలు నమోదు చేపించినని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను మండల ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి బలంగా తీసుకెళ్లి వివరించడం జరిగిందని అన్నారు, పార్టీ కోసం కష్టపడ్డా నేను అధిష్టానం గుర్తించి జడ్పీటిసి టికెట్ ఇవ్వాలని గద్దల రమేష్ కోరినా

## శేషగిరి నగర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన మహిళా సమైక్య అధ్యక్షురాలు కరిసే రత్నకుమారి





కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, శేషగిరి నగర్ గ్రామపంచాయతీ లోని. మహిళా సమితి ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో, మహిళా సమైక్య అధ్యక్షురాలు కరిసే రత్నకుమారి మాట్లాడుతూ, శ్రామిక మహిళలలకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించడం జరిగినది, ఈ సందర్భంగా కరిష రత్నకుమారి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల పనిచేసే శ్రామిక మహిళలకు పనికి తగ్గ వేతనం చెల్లించటలేదని, గత సంవత్సరంలో చేసిన పని డబ్బులు ఈ కొత్త సంవత్సరంలో డబ్బులు కూడా సరిగా రాలేదని చాలామంది చెప్పడం జరిగినది, ఎండలు ముదురుతున్న వందరోజుల పని చేసే దగ్గర టె%శీ%ట్ వేయడం కానీ, మజ్జిగ ఇవ్వడం చాలా చోట్ల జరగడం లేదు, ఎండలకు అనారోగ్య భారిను పడకుండా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాలని,ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య తరుపున డిమాండ్ చేస్తున్నా ము, ప్రతి పనిలో మహిళల శ్రమను దోచుకుంటున్న బట్టల షాపు, ఫ్యాన్సీ షాప్‌ల యాజమాన్యం వారికి సరియైన సౌకర్యాలు కల్పించకుండా ఐదు ఆరువేల జీతాలతో షాపుల్లో పెట్టుకొని మహిళల శ్రమను దోచుకుంటున్నారు, వారి శ్రమను గుర్తించి వేతనాలు పెంచాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, నంది సరోజ, ఝాన్సీ, షర్మిల, స్వప్న, విజయ, హైమా వతి, ఏసు మణి, సునీత, శాంతి, సుశీల, అరుణ, రజిత, పద్మ,,సావిత్రి, జమ్మి,,సక్రి,,రమాదేవి, సరోజ, జయ, లక్ష్మి పాల్గొన్నారు,

## ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పరామర్శించినఎమ్మార్పీఎస్ నాయకుల బృందం-రాష్ట్ర నాయకులు నల్ల శ్రీను మాదిగ

కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంచిపెల్లి మండల కేంద్రంలోని. సారయ్య కాలనీలోని, వారి నివాసమందు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పరామర్శించిన. స్వర్గీయ మద్దెల ఎస్తేరు రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్య మాదిగ, జిల్లా ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల గురునాథ మాదిగ, వంగూరు రామ్మూర్తి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోక్ కన్వీనర్ ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ దాసరి సారధి మాదిగ, కొత్తగూడెం సీనియర్ నాయకుడు పుల్లూరు కుమార్ మాదిగ, దాసరి సాంబ మాదిగ, బాలకృష్ణ,రామ్మూర్తి, నరసాపురం వెంకట్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వర్గీయ ఎస్తేర్ రాణి అమర్ రహే జోహార్ స్వర్గీయ స్టేట్ రాణి కి అని నినాదాలతో ఆ ప్రాంగణం మారు మ్రోగింది.అనంతరం నల్ల శ్రీను మాట్లాడుతూ , మద్దెల శివకుమార్ అన్న నిస్వార్థపరుడైన గొప్ప నాయకుడని, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు



కి పిఏగా పనిచేసినప్పుడు శివకుమార్ అన్న వెనుక 100 మంది యూత్ ఉండేవారని, అందులో తాను ప్రథమ భాగంలో ఉండేవాడినని, అంతేకాకుండా స్వర్గీయ ఎస్తేర్ రాణి వదినమ్మ తో, తమకెంతో సాన్నిహిత్యం ఎనలేనిదని , ఆమె ప్రేమ కలిగిన గొప్ప సేవా తత్పరురాలని నల్ల శ్రీను కొనియాడారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మధ్యలో శివకుమార్ మరియు నల్ల శ్రీను మాదిగ లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 09 మార్చ్( తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలో జిల్లా బీసీ కార్యాలయం నందు అట్టహాసంగా మహిళా దినోత్సవం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొదుమూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంఘం లోని మహిళలని శాలువాలతో సత్కరించడం జరిగింది. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ 150 సంవత్సరాలు కిందట ఈ దేశంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితం అయ్యారని దానికి గల కారణం ఆనాడు ఉన్నటువంటి హిందూ మత చాందసవాదులు చదువులు నేర్పించలేదు ఈ యొక్క విషయాన్ని గ్రహించి మహాత్మ జ్యోతిరావు పూలే స్త్రీలను చదువు నేర్పించడం తన భార్య అయిన సావిత్రిబాయి పూలే తో విద్యాసంస్థల స్థాపించి విద్యాబుద్ధులు నేర్పించడం వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సనాతన బ్రాహ్మణవాదంపై పోరాటం చేసి అస్పృశ్యతను నివారింపజేశారు మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి కావడానికి రిజర్వేషన్లను ఏర్పాటు చేశారు మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు ఆస్తి హక్కులు పురుషులతో సమానంగా జీవించే విధంగా చట్టాలను రూపొందించి మహాత్ములు అయ్యారని పేర్కొన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాతి శ్రీనివాసరావు స్త్రీల సమాన హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని మహిళలకు 50% రిజర్వేషన్ ని ఏర్పాటు చేస్తూ బిసి మహిళలకు సబ్ కోట ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గుములాపురంసత్యనారాయణ కొప్పుల రమేష్ శనిగల సత్యనారాయణ కుంచె లావణ్య బుర్ర జయమ్మ రేణుక రాజేశ్వరి పుష్ప లత కాసర్ల సుశీల రెంటపల్లి మాధవి లత తదితర మహిళలకు గౌరవంగా సన్మానించడం జరిగింది




# రేపటి నుండి పోరాటాన్ని ఉధృతం చేయండి

## ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ ఫలితాలు పరీక్షలు నిలిపివేయాలి.

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షులు.మంద కృష్ణ మాదిగ పిలుపు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. అన్ని మండల కేంద్రాలలో. మంద కృష్ణ పిలుపుమేరకు. వీలే నిరాహార దీక్షలు విజయవంతం చేయాలని. ఎమ్మార్పీఎస్ భద్రాద్రి జిల్లా నాయకులకు కొప్పుల రమేష్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్ -1 , గ్రూప్ -2 ,గ్రూప్ -3, హెచ్ డబ్ల్యు ఓ , ఎక్స్టెంషన్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య. దీని ద్వారా మాదిగలు మరియు ఉప కులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలకు సిద్ధపడడం చేపట్టడం దారుణం.. ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలి. ఎస్సీ వర్గీకరణకు



చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ... రేపటి నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అన్ని జిల్లా , మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కోరుతున్నాం. సామాజిక ఉద్యమ నమస్కారాలతో.. ఉద్యమ నమస్కారాలతో. కొప్పుల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ భద్రాది జిల్లా నాయకులు.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్‌లో విశేష ఆదరణ

## కలెక్టర్ ఆలోచనతో నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన.

## ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్.

## భద్రాద్రి కొత్తగూడెం మహిళా సంఘాలకు మార్కెటింగ్‌లో కొత్త మార్గదర్శకం.





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 09 మార్చ్( తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచన మేరకు, "ఎక్స్ ప్లోర్ భద్రాద్రి కొత్తగూడెం" కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి 9న ఆదివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన "రన్ ఫర్ హర్" (రన్ ఫర్ హర్ ) అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల రన్ నిర్వహించబడింది, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పౌడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్పపూలు, విప్పనూనె, మిల్లెట్స్‌తో తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రిమిక్స్ మరియు డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయమైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఉత్పత్తులను ఈవెంట్‌లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు. జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ జ్యోతి (డీపీఎం ), వెంకయ్య (ఏపీఎం ) తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు.

# దమ్మపేటమండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 9:అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈరోజు అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు.ముందుగా మొండివర్రే గ్రామంలో కుంట నాగబాబు కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో జరిగిన ముత్త పుల్లారావు కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో మరియు రామారావు(మీసేవ) మేనకొడలి నూతన వస్త్రబహుకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు,పోతినేని వెంకట్ రావు,నందం,అబ్దుల్ జిన్నా,యార్లగడ్డ శ్రీను,భద్ర



రావు,బెకం వెంకటేశ్వరరావు,దారా జనార్ధన్,వసుమర్తి రాంబద్రం,రాజు,తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల బాగోగుల కోసం నిరంతర శ్రామికుడు కాసాని

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి :- భూపతి

కొత్తగూడెం ఆర్సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లో ప్రజానాయకుడు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సంస్మరణ సభనులి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోలి భూపతి. మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న అయిలయ్య అమరజీవి. అని అన్నారు. తానూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ పోరాటాలు చేసి ఆయన అమరుడు అయ్యాడని. భూపతి, అన్నారు. ఈ




కార్యక్రమంలో,భూపతి, తోపాటు,యాదవ సంఘం నాయకులు పోతురాజు వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,

# మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ మార్చి 9(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ రోడ్డులో డాక్టర్ కొల్లిశెట్టి.నరేష్ సోదరుడు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు విక్రయపరుస్తూ , సేవాధృక్పథంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనలన్నారు. మెడికల్ షాపు యజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు.మెడికల్ షాపు యాజమాన్యం శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు.ఈకార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్లాల్, రమణ,డాక్టర్ రమేష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 9): ఖమ్మం : రంజాన్ మాసం సందర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మీకోసం మేమున్నాం టీం - చర్ల వారి అధ్వర్యంలో 171 వ వారాంతపు సంతలో అన్నదాన కార్యక్రమం :చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్





చర్ల మార్చి 9 (తెలంగాణ పత్రిక)మీకోసం మేమున్నాం టీం – చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతలో ప్రతీ ఆదివారం అన్నదానం కార్యక్రమం చేస్తున్నారు. ఇప్పటికి 171 వ వారాలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓ అజ్ఞాత వ్యక్తి పంపిన వితరణ, కీర్తిశేషులు గంటి సుబ్బారావు మాష్టారు, వర్థంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణలతో అన్నదానం చేసినట్లు తెలిపారు. మద్యాహ్నం 12 గంటలకు చర్ల – శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ , తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి ఉచిత అన్న సంతర్పణ చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ, దొడ్డి సూరిబాబు, రౌతు నర్సింహారావు, శిరిపురపు శివ, కొంగూరు నర్సింహారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డ ప్రభుదాస్, పాశికంటి సంతోష్, దొడ్డి తాతారావు, చందమల్ల రాజు, ఉమ్మలేటి మల్లికార్జునరావు, కర్ణాటి మధు, చింతల రాము, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్స్ ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి

కొత్తగూడెం టౌన్ మార్చి 9( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం లీగల్ :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కాక్షిదారులకు, న్యాయవాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ, "న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. న్యాయ సేవల్లో మార్పులు తీసుకురావడం, మౌలిక సదుపాయాల పెంపు, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడానికి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. ఇందులో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాలు, లీగల్ ఎయిడ్ సర్వీసెస్, పేద ప్రజలకు, మహిళలకు, అవసరమైనవారికి ఉచిత న్యాయ సహాయ కార్యక్రమాలపై చర్చించారు. న్యాయ సేవలు అందరికీ సమానంగా అందాలని, ప్రజలు తమ హక్కులను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. అంతేకాక, జిల్లా న్యాయ శాఖ సిబ్బంది కూడా హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని సన్మానించి, న్యాయ వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులకు మద్దతుగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్ , ,లగడపాటి సురేష్, మీనా కుమారి,ప్రమీల కృష్ణకుమారి,యాదా రమణ, మల్లికార్జున్, సత్యనారాయణ, ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్,కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.





## ఇస్కాన్ వాల్యూ ఎడ్యుకేషన్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్.

### కలెక్టర్ తో మందారం మొక్కను నాటిచ్చిన ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 9 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : పోశెట్టి ప్రకాష్ (హరే కృష్ణ దాస్) ఇస్కాన్ గౌరవ సభ్యునీ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి హై స్కూల్ కొత్తగూడెంలో ఇస్కాన్ వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో 20 ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో క్రితంలో నిర్వహించిన పోటీలో గెలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రైజెస్ ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత కలెక్టర్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రైసెస్ అందజేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ మతమైనా సమాజానికి మంచి చేసే కార్యక్రమాలకి స్వాగతిస్తామని ఈరోజు ఇస్కాన్ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పోశెట్టి ప్రకాష్ ని అభినందించారు, ఈ కార్యక్రమానికి ముందుగా ప్రకృతి హరిత దీక్ష లో భాగంగా ఈ దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టూరు నుర్వి రాజశేఖర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో ఒక మందారం మొక్కను నాటిచ్చినారు తదుపరి అతిథులకు ఈ కార్యక్రమం అధ్యక్షులు పోశెట్టి ప్రకాష్ చేతులమీదుగా పచ్చని మొక్కలతో స్వాగతం పలికిచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి గుండా శ్రీనివాస్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ, గౌరవ అతిథులు అనిల్ కుమార్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ డివైజియం, నరసింహ పూజాదాస్ ముంబాయి ఇస్కాన్ జు జు, భవానీ ప్రసాద్ పద్మావతి సిల్క్ ఓనర్ మరియు ఇస్కాన్ గౌరవ సభ్యులు మరియు శ్రీకృష్ణ భగవానుని భక్తులు పాల్గొన్నారు.





## మహిళలు మహారాణులు మహిళ శ్రీ శక్తి అవార్డ్స్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 9): ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో గల పసుమర్తి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పౌర సమితి , మహాత్మా గాంధీ ఫౌండేషన్ , పులిపాటి నగర్ వాసవి క్లబ్ , పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 18 మంది మహిళా మనులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంప న్నుడు , పౌర సమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవత్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడారు . ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని , విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో... పనిచేస్తున్న మహిళలు ను సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటుంది అని అన్నారు .



పౌరసమితి షేక్ ఖాసీమ్ , వరప్రసాద్ , బొగ్గవరపు సతీష్ , పసుమర్తి శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్రలి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ ,కొల్లూరు కృష్ణమూర్తి , పద్మజరెడ్డి , శ్రీ కళ రెడ్డి , గుమ్మడవెల్లి శ్రీనివాస్ , పలువురు ప్రముఖులు , మరియు పులిపాటి పారా , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

# మగువే జగమంతా

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలులికేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 9): వివిధ రంగాల్లో రాణిస్తున్ మహిళలకు ఘన సన్మానం ఖమ్మం : మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.





## కాసాని పోరాట చరిత్రను చాటి చెప్పే ఫోటో ఎగ్జిబిషన్

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత రాజారావు అమరజీవి కాసాని ఐలయ్య సిపిఎం ప్రజా ఉద్యమంలో ప్రవేశించిన నాటి నుండి తాను మరణించినంతవరకు సుమారు 50 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కాసాని ఐలయ్య కాసాని లక్ష్మి పాల్గొన్న పోరాటాలను వారి నాయకత్వంలో సాగిన ఉద్యమాలను నాటి పోరాటాల చరిత్రను గుర్తు చేసే విధంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాసాని పోరాటాల చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్ ను సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత కొత్తగూడెం కేంద్రంగా అమరజీవి కాసాని ఐలయ్యను నాయకుడిగా తీర్చిదిద్దటంలో కృషిచేసిన పి రాజారావు ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు యువకుడిగా ప్రజా ఉద్యమాల్లో ప్రవేశించిన కాసాని ఐలయ్య మరియు కాసాను లక్ష్మి దంపతులిద్దరూ ఒకే ఆశయం కోసం తుది శ్వాస వరకు పనిచేశారు 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో వారు చేసిన పోరాటాలు సాధించిన విజయాలు పడిన కష్టాలు నిర్బంధాలను తెలియచెప్పే విధంగా వెయ్యికి పైగా ఫోటోలతోటి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది కాసాని ఐలయ్యను లక్ష్మిని వారి పోరాటాలను ఫోటో ఎగ్జిబిషన్ ఆవిష్కరించింది.



## అమరజీవి కాసాని పోరాటల స్మరణతో...ఎరుపెక్కిన సుజాత నగర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మార్చి 9 (తెలంగాణ పత్రిక)సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ సందర్భంగా కాసాని ఐలయ్య పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ ఎరుపెక్కింది వేలాదిమంది సిపిఎం కార్యకర్తలు ప్రజలు ఎర్రజెండాలు చేతబట్టి జోహార్ కామ్రేడ్ కాసాని అంటూ నినదించారు సిపిఎం రాష్ట్ర నాయకుడైన కాసాని ఐలయ్య జనవరి 25వ తేదీన మరణించారు. సంస్మరణ సభ కార్యక్రమాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సుజాతనగర్ ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నుండి సుజాతనగర్ హై స్కూల్ వరకు భారీ ర్యాలీ ,రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. ఐలయ్య జీవించిన 75 సంవత్సరాలకు గుర్తుగా ఎర్ర చొక్కాలు ధరించిన 75 మంది యువ కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు. దారి పొడవునా జోహార్ కామ్రేడ్ కాసాని, వర్గ పోరాటాలు వర్ధిల్లాలి, కాసాని ఆశయాలు సాధిస్తాం, కూలిపోరాటాల యోధుడకు కన్నీటి నివాళి రైతాంగ ఉద్యమ నాయకుడికి జోహార్లు అంటూ నినదించారు. సుజాతనగర్ ప్రాంత అభివృద్ధి కోసం కామ్రేడ్ కాసాని ఐలయ్య చేసిన పోరాటాలు, తాను సర్పంచ్ గా ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన పనులు, నీతివంతమైన ప్రజా పాలన అన్నింటిని సుజాతనగర్ ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఐలయ్య సంస్మరణ సభ ర్యాలీ జరిగిన దారి పొడవున ప్రజలు, సుజాతనగర్ వ్యాపారులు వారి ఇండ్లముందు దుకాణాల ముందు నిలబడి ఐలయ్యకు వినమ్రపూర్వకంగా నివాళులర్పించారు. ప్రజల మనిషిగా కూలీ ,భూమి పోరాటాలకు నాయకత్వం వహించిన కాసాని ఐలయ్య సిపిఎం నాయకత్వంలో తాను సాధించిన విజయాలను సంస్మరణ సభ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు గుర్తు చేసుకున్నారు. సుజాతనగర్ అభివృద్ధి కోసం, ఏనుకూరు నుండి పాల్వంచ వరకు అనేక ఇండ్ల స్థలాల పోరాటాలకు సిపిఎం ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య నాయకత్వం వహించాడు. ఆ పోరాటాల సందర్భంగా ఇంటి స్థలాలు పొందిన పేదలు సిపిఎం పోరాటాన్ని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఐలయ్యను గుర్తు చేసుకున్నారు. దారి పొడవున కాసాని అయిలయ్య నిర్వహించిన పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ వీధులు మార్మోగాయి. సంస్మరణ సభ సందర్భంగా నిర్వహించిన భారీ ప్రజా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వేపల గడ్డ నుంచి బహిరంగ సభ స్థలం వరకు వివిధ పోరాటాలలో ఐలయ్య పాల్గొన్న ఫోటోలతోటి ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, హోర్డింగ్ లు సుజాతనగర్ మేజర్ పంచాయతీ తో పాటు వేపల గడ్డ వరకు ఎర్రజెండాలతోటి అలంకరించి సుజాత నగర్ ను పార్టీ శ్రేణులు ఎరుపెక్కించాయి. ప్రజా సమస్యలపై పోరాటాలతో ఎరుపెక్కిన ఉద్యమాల గడ్డగా సుజాతనగర్ పేరును నిలబెట్టడంలో సిపిఎం నాయకుడిగా ఐలయ్య కృషి ఎనలేనిది .సంస్కరణ సభ ర్యాలీ అగ్రభాగంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు వేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ జిల్లా కమిటీ సభ్యులకు ధర్మ కాసాని, భూక్య రమేష్ దొడ్డ రవి ముదిగొండ రాంబాబు చిరంజీవి ఐలయ్య కుటుంబ సభ్యులు లెనిన్ జ్యోతి పావని తదితరులు ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు.



# మహిళల హక్కులకై పోరాడుదాం.!

## - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ పత్రిక): 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ మరియు అమానవీయ పని పరిస్థితులకు సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా మరియు తమకూ ఓటు హక్కు కావాలనే డిమాండుతో మహిళా కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. సిద్దిపేటలోని కార్మిక కర్షక భవనంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవంలో పద్మశ్రీ అట్లాడుతూ జర్మన్ విప్లవకారిణి, సోషలిస్ట్ నాయకురాలు క్లారా జెట్కిన్ ప్రతిపాదన ప్రకారం ఆగస్టు 1910లో డెన్మార్క్లోని కోపెన్హాగన్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ ఉమెన్స్ కాన్ఫరెన్స్లో మార్చి 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయమైందన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి దీనిని అధికారికంగా గుర్తించటంతో, అప్పటినుండి భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందని అన్నారు. మహిళలకు సమానత్వం, న్యాయం, దోపిడీ, వివక్ష మరియు హింస లేని జీవితం లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతున్నది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క సోషలిస్ట్ వర్గ దృక్పథాన్ని మరుగునపరచి, వ్యాపార సంస్కృతి పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో మహిళలు చాలా దారుణమైన పరిస్థితుల మధ్య మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. మహిళలపై, ముఖ్యంగా శ్రామిక మహిళల హక్కులపై వివక్ష , దాడులు విపరీతంగా పెరిగాయి. దేశంలో దాదాపు డెబ్బై శాతం మంది మహిళలు నిరుద్యోగులు ప్రమాదకరమైన స్వభావం కలిగిన పనుల్లో ఎక్కువగా పని చేస్తున్నారన్నారు. దీంతోపాటు ఎటువంటి వేతనాలు చెల్లించని పనులలో మహిళల వాటా పెరుగుతోందని... అంగన్వాడి, అశా, మధ్యాహ్న బోజనం, జాతీయ ఆరోగ్య మిషన్, ఐకెపి, పట్టణ ఆర్పీ లు మొదలైన కేంద్ర పథకాలలో పనిచేసే కార్మికులలో అత్యధికులు మహిళలే అని చెప్పారు. వీరిని బిజెపి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించట్లేదని... కనీస వేతనాలు అమలు చెయ్యట్లేదు... గౌరవ వేతనం, పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు చట్టపరమైన హక్కులపై సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని తెలిపారు. భారతీయ మహిళల్లో 45 శాతం మంది పిల్లల, వృద్ధుల సంరక్షణ కారణంగా ఎటువంటి జీతభత్యం లేని పనిలో రోజుకు ఆరు గంటలు చ్చిస్తున్నారని లెక్కలు చెప్పుతున్నాయని... స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి)లో మహిళల కుటుంబ పని విలువ సంవత్సరానికి రూ. 22 లక్షల " ఈ స్థితిలో గృహిణిగా మహిళలు చేస్తున్న పనిని ప్రభుత్వం గుర్తించాలని సిఐటియు చాలాకాలం నుండి డిమాండ్ చేస్తోందన్నారు. ఆహారం, ఆరోగ్యం, విద్య మొదలైన బాధ్యతల నుండి ప్రభుత్వం తప్పుకోవడం వల్ల మహిళా ఆరోగ్య జీవన దిస్థితులపైన ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. దేశంలో పనిప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, వేతన అసమానతలు ప్రపంచంలో కన్నా అత్యధికంగా ఉన్నాయి. పురుషులతో సమానంగా పనిచేస్తున్నా వారి వేతనాలలో 40శాతం మాత్రమే పొందుతున్నారు. వివిధ రంగాలలో ఉద్యోగాలు, ప్రమోషన్లలో మహిళలకు లింగ వివక్ష ఎక్కువగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం సంఘటిత రంగంలో సకాలంలో వేతనాలు పొందుతున్న మహిళల్లో 31శాతం మాత్రమే ప్రసూతి ప్రయోజనం పొందుతున్నారన్నారు. అసంఘటితరంగ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని... మహిళా ఉద్యోగుల పిల్లలకు పాలు ఇచ్చేందుకు సమయం ఇవ్వబడదని... మహిళా కార్మికులకు లేదా బాలికలకు (విద్యార్థినులు) రుతుక్రమ యంలో సెలవులు ఇవ్వాలనే నిబంధన లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘమైన పని గంటలు, కష్టతరమైన టార్గెట్ల మూలంగా ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల . పని, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత లేకుండా రోజుకు 24 గంటలపని చేయించుకోవటానికి మహిళలచేత రాత్రి షిఫ్టులో పనిచేయించే క్రమంలో వారికి భద్రతా, సురక్షిత ప్రయాణ ఏర్పాట్లు కల్పించాలనే చట్టాలు. నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.




సమాన వేతనం, ప్రసూతి ప్రయోజనాల అమలులో తీవ్ర లోపం ఎక్కువగా జరుగుతున్నది.. లేబర్ కోడ్లు అమలైతే కనుక కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయన్నారు. భారతదేశంలో మహిళలు మరియు పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయిలో ఉంది. సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం నమోదవుతోంది. వారిలో 15 శాతం మైనర్లు ఉన్నారు. 2022లో మన దేశంలో గంటకు మహిళలపై నేరాలపై 51 ఎఫ్ఆర్లు నమోదయ్యాయని... పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పిఓఎసాహెచ్) 2013లో ఆమోదించినప్పటికీ, ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వరంగ సంస్థలలో కూడా అంతర్గత ఫిర్యాదు కమిటీలు అన్నిచోట్ల ఏర్పడలేదు. 2023లో పని ప్రదేశాలలో లైంగిక వేధింపులలో 31శాతం గణనీయంగా పెరిగాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే మహిళలు కూడా లైంగిక వేధింపులు, హింసను ఎదుర్కొంటున్నారని మూడింట ఒక వంతు మంది మహిళలు గృహ హింసకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలు మహిళల పట్ల ద్వేషాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, కోశాధికారి గొద్దుబర్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తునికి మహేష్, సభద్ర, మనోహరి, కల్పన,సుధారాణి, లక్ష్మి, సంధ్యారాని, మమత, కృష్ణవేణి, పావని ఫాతిమా,వరకుమారి,రజని తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు ఆర్థిక సహాయం



పినపాక, మార్చి 9(తెలంగాణ పత్రిక) పినపాక మండలం ఉప్పాక పంచాయతీ రావిశెట్టి గూడెం గ్రామానికి చెందిన కుంజ పుల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి దశదినకర్మలకు పద్మశాలి యువజన సంఘం తరపున 25 కేజీల బియ్యం 3000 రూపాయల నగదును ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హైకోర్టు పోర్టు పోలియో జడ్జికి స్వాగతం పలికిన భద్రాచలం న్యాయవాధులు



భద్రాచలం మార్చి 9 (తెలంగాణ పత్రిక) భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు కి ఆదివారం హైకోర్టు పోర్టు పోలియో జడ్జి సూర్య పల్లి నంద భద్రాచలం కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా వారికి భద్రాచలం న్యాయవాది సాధన పల్లి సతీష్, న్యాయవాదులు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాన్ని అందజేసారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా సుజాతనగర్ ఎస్సై రమాదేవి గారిని ఘనంగా సన్మానించిన లక్ష్మీదేవి పల్లి సి ఐ రాయల వెంకటేశ్వరరావు . మరియు జిల్లా ఆర్గనైజింగ్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు ,మెట్టు సైదు బాబు




కొత్తగూడెం ఆర్సి మార్చి 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో పసుపులేటి వీరబాబు మాట్లాడు తూ.. మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని, రాబోవు రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## బీరప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యకంలో పాల్గొన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 09వట్ పల్లి మండలం సాయిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన బిరప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మరియు గజస్థంభం ప్రతిష్టపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి ఈ కార్యక్రమంలో సాయిపేట మాజీ సర్పంచ్ మల్లేశం,వైస్ ఎంపిపి బస్వరాజ్,మాజీ ఎంపిటిసిలు తమ్మన్నగారి సంగన్న,శివాజీ,రాజు,గ్రామ ఉప సర్పంచ్ గోపాల్, మొగులయ్య,రమేష్,శేఖర్, మధు,సంగమేశ్వర్,బీరప్ప మరియు గ్రామస్థులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదిగల జనాభా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలి

దుబ్బాక ప్రతినిధి, మార్చి09(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పులతో భారీగా తరలివచ్చి ఆదివారం మండల కేంద్రంలోని సూపర్ మార్కెట్ నుండి అంబేడ్కర్ విగ్రహం, చాకలి ఐలమ్మ విగ్రహం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు, అక్కడి నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు హాజరై మాట్లాడుతూ షేమిమ్ అక్తర్ కమిషన్ నివేదికలో ఎస్సీ వర్గీకరణ విషయంలో కొన్ని అవకతవకలు జరిగాయని, అవి సరియైన మార్గంలో సవరణలు చేసి మాదిగల జనాభా ప్రాతిపదికన ప్రకారం తొమ్మిది శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని. గ్రూపులు కాకుండా ఏ, బి, సి, డి లుగా వర్గీకరించాలన్నారు. మాదిగ ఎమ్మెల్యేలకు క్యాబినెట్లో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ప్రధాన కార్యదర్శి టెంకంపేట నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రామోల్ల స్వామి, చిరంజీవి,మండల కోశాధికారి లక్ష్మణ్, తుదు%శీ% నర్సింగరావు, ప్రకాష్, సాయిలు, అయ్యగల్ల రవి, వివిధ గ్రామాల అధ్యక్షులు తుదుం స్వామి, దప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మక శక్తికి అద్దం పడతాయి

### - ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి




నంగునూరు, మార్చి 9 (తెలంగాణ పత్రిక):విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తికి, ప్రతిభకు సాంస్కృతిక కార్యక్రమాలు అద్దం పడతాయని నంగునూరు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శనివారం రాత్రి వార్షికోత్సవంలో భాగంగా విద్యోత్సవం జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు(కల్చరల్ కాంపిటీషన్స్ ) నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా



మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, జిల్లా ఎడ్యుకేషన్ కల్చరల్ కమిటీ సభ్యుడు పబ్బోజు రాజమౌళి, ట్రస్మా సభ్యుడు సంతోష్, పాఠశాల డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, వాణిశ్రీ , ఆన్సీ, మంజుల, టోజిన్, కరాటే మాస్టర్ సంతోష్ తదితరులు విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలు అయిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీలకు మెరుగైన జీవితం కోసమే కులగణన సర్వే

### - రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ పత్రిక): బీసీ కులాలకు మెరుగైన జీవితాన్ని అందించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన సర్వే నిర్వహించారని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి తెలిపారు. ఆదివారంసిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఓ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మిని మర్యాద పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు కలిశారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు బాలలక్ష్మీతో ఉద్యమకాలం నాటి నుండి నేటి వరకు బీసీల స్థితిగతులపై చర్చించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన బిసి కుల గణనపై చర్చించారు. ఈ సందర్భంగా బీసీ కులాలకు, శ్రమనే



ఆధారంగా చేసుకుని బతికే వారికి మెరుగైన జీవితాన్ని అందించేందుకు కావాల్సిన చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని బాలలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వాసురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్ బిజెపి అధ్యక్షుడి భూభాగోతం

## పక్కనే ఉన్న పట్టాభూమికి ఎసరు-బాధితులు ఆవేదన



వెల్దుర్తి ప్రతినిధి మార్చి 09 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోతమ స్థలం హద్దులను చూపించి పాత ఇంటి పై గ్రామ కంఠం క్రింద గిఫ్ట్ డిడి ద్వారా తనుభూమిని మాసాయిపేట మండల బిజెపి అధ్యక్షుడు వేణుగోపాల్ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మాసాయిపేట గ్రామానికి చెందిన చిట్యాల సత్తయ్య కుటుంబానికి సంబంధించిన 277 సర్వే నెంబర్ గల 75 గజాల ఇంటి స్థలాన్ని హద్దులను చూపిస్తూ అదే గ్రామానికి చెందిన చాకలి సత్యనారాయణ తన కుమారుడైన వేణుగోపాల్ ప్రస్తుత బీజేపీ మండల అధ్యక్షుడు గత ఎడాది డిసెంబర్ 3న గిఫ్ట్ డిడి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాడు. ఆదివారం సత్తయ్య కుటుంబ సభ్యులు తమ 75 గజాల ఇంటి స్థలంలో భూమి పూజ నిర్వహిస్తుండగా చాకలి సత్తయ్య కుటుంబ సభ్యులు తమ స్థలంలో ఎలా భూమి పూజ చేస్తారంటూ తమను అడ్డుకోవడంతో గొడవ జరిగింది దీంతో చాకలి సత్యనారాయణ తమ స్థలంలో అక్రమంగా భూమి పూజ చేస్తున్నారంటూ చేగుంట పోలీస్ స్టేషన్ లో తమపై ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర నాయకుల

అండదండల తో తమపై అక్రమంగా కేసులు చేయిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు తమకు తెలియకుండా తమ స్థల హద్దులను ఎలా రిజిస్ట్రేషన్ చేయించారం టూ మండిపడ్డారు అక్రమ డాక్యుమెంట్లను సృష్టించి తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని బాధితులు కన్నీటి పర్వతమయ్యారు.




## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన అఖిలపక్ష నాయకులు.



చేర్యాల, మార్చి 09 (తెలంగాణ పత్రిక): చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కై కార్యాచరణలో భాగంగా అసెంబ్లీలో చర్చకు తీసుకురావాలని కోరుతూ ఆదివారం జనగామ ఎమ్మెల్యే పళ్ళా రాజేశ్వర్ రెడ్డిని చేర్యాల రెవెన్యూ డివిజన్ (జేఏసీ) అఖిలపక్ష నాయకులు కలిశారు. జేఏసి చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య , సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బురుగు సురేష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, బీఆర్ఎస్ మాజి ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, సిపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తి రెడ్డి, సిపీఎం జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట మావో, టిడిపి పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ రెడ్డి, బిజెపి నాయకులు పొతుగంటి రాందాస్ తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

## అసమానతలు లేని సమాజం బుద్ధుని ఆలోచన విధానం తోనే - నాగభూషణం బంతే.

దుబ్బాక ప్రతినిధి, మార్చి09(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బౌద్ధ సమ్మేళనంలో బౌద్ధ ఆధ్యాత్మికవేత్త నాగభూషణం బంతే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనం, కరుణ నేటి సమాజానికి ఎంతైనా అవసరమని యుద్ధకాంక్షలు అని ప్రపంచం, అసమానతలు లేని సమాజం బుద్ధుని ఆలోచన విధానంతోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఆధునిక జీవన విధానంలో బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతగానో అవసరం అన్నారు. బౌద్ధం ఒక మతం కాదని మానవత్వంతో కూడుకొని ఉన్న ఒక జీవన విధానమని, ఉరుకులు పరుగుల జీవితములో సాంత్వన కరువైన తరుణంలో బుద్ధుని వాక్కు నేటి సమాజానికి అవసరం ఉందని తెలిపారు. నేటి యువత బుద్దుని మార్గంలో ప్రయానించాలని మానసిక ప్రశాంతత పొందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శృతి పూలే ఫౌండేషన్ చైర్మన్ ఉప్పర మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్, ప్రముఖ కవి రాచకొండ, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదంత్ మౌర్య, నమస్తే తెలంగాణ బ్యూరో రిపోర్టర్ బండారు రాజు, ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శంకర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, బిఎస్ఐ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు సావుల రాజమౌళి, పుట్ట రాజు,తిరుపతి, జర్నలిస్ట్ శంభు లింగం, చెన్న రాజు, మహేందర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



### శారాజిపేట గ్రామంలో

# కోలాట కళాకారుల తో సమావేశం...

**- పాల్గొన్న తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 09తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో కోలాట కళాకారుల సమావేశం ఆదివారం రోజున జరిగింది. ఈ సమావేశం అధ్యక్షులు రేణుక అందాలు పుట్టల ఉమా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు అవకాశం కల్పించాలని అదేవిధంగా కళాకారులందరికి బ్యాంకులలో రుణ సదుపాయాలు కల్పించాలని కళాకారులందరికీ ప్రభుత్వం పరంగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డులు జాతీయ గ్రామీణ ఉపాధిలో సెంటు భూమి లేని వాళ్లకు సంవత్సరానికి 12,000 రూపాయలు స్కీమును వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన




వాగ్దానాలు యువ మహిళలకు నెలకి 2500 రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందిని,అన్నిటిని కూడా పరిష్కారం చేయాలని చెక్క వెంకటేష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్లపందాలు కవిత సరూప అనిత అండాలు ఎలేంద్ర ఇంకొక ఖండాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 09:మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హలో పద్మశాలి చలో హైదరాబాద్ సభకు భారీ గా తరలి వెళ్లిన ఆలేరు పద్మశాలీ కుల బంధువులు .....



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 09హైదరాబాద్ లో జరిగే 17 వ అఖిల భారత మరియు 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ కు ఆదివారం రోజు ఆలేరు పట్టణ,గ్రామాల నుండి 10 బస్సులలో,కార్లలో, వివిధ వాహనాలలో సుమారు గా 500 మంది బయలు దేరి వెళ్లడం జరిగిందని ,ఈ సభ పద్మశాలి కులస్తుల ఐక్యత చాటడానికి,రాజకీయ అవకాశాల లబ్ధికి ఉపయోగ పడుతుందని ఆలేరు పట్టణ పద్మ శాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ చింతకింది మల్లేశం మాట్లాడుతూ ఈ సభ పద్మశాలీలు రాజకీయం గా ఎదగడానికి, దేశ జనాభాలో వ్యవసాయం తరువాత అధికంగా ఆధారపడే రంగం చేనేత అని, అందులో గల సమస్యలను ప్రభుత్వం కు తెలియచేసి వివిధ పథకాలను అమలు పరుచుకొనే వీలవుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో ఆలేరు పట్టణ గౌరవ అధ్యక్షులు బింగి నర్సింహులు,ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణ మూర్తి,కోశాధికారి చింతకింది ప్రకాష్ ,ఆలేరు మండల పద్మశాలి అధ్యక్షులు సామల సత్య ఋషి (టంగుటూరు ) ప్రధాన కార్యదర్శి అంకం రాజు ( కొలనుపాక ),బడుగు జహంగీర్, వార్డు అధ్యక్షులు, పద్మ శాలి, చేనేత నాయకులు పాశికంటి ఉపేందర్,భోగ వెంకటాచలం, పాము మార్కండేయ,చింతకింది కృష్ణ, బేతి వెంకటేష్,గట్టు రాజు,చింతకింది సత్య నారాయణ,బేతి శ్రీనివాస్, రేగోటి వెంకటేష్,బిర్రు వెంకటేష్,గిరి ప్రసాద్,కిషోర్, మెరుగు శ్రీధర్,గట్టు శ్రీనివాస్,చింతకింది మార్కండేయ,అమృతం నర్సింహులు,చిట్టిమిళ్ల వెంకటేష్,కటకం మల్లేష్, నర్సింగ రావు,నారాయణ సిద్దులు,కటకం సత్య నారాయణ,చిట్టిమిళ్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

# టి.గోపాల్ రావు జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 09:దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి.గోపాలరావు ఐఏఎస్ 75వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఆదివారం నాడు దీన శరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎస్సీల కోసం ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు కలెక్టర్లు కావాలని చాలావరకు కృషి చేసిన మొట్టమొదటి వ్యక్తి,ఎంతోమందిని ఐఏఎస్ చేపించిన వ్యక్తి, దళితుల ఆశాజ్యోతి ఇప్పటికీ ఐఏఎస్ ఐపీఎస్ లకు సహాయ సహకారాలు అందజేస్తున్న గొప్ప వ్యక్తి అని,విద్యావేత్త గోపాల్ రావు



అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సహాయ సహకారాలు అందజేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్,శ్రీరాముల లక్ష్మణ్,ఎండి. మాదర్, కే కృష్ణ స్థానిక వార్డెన్ ఆర్.శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త

అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపో యినా ఈ అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతా యని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు. **డిజిటల్ తెరల దెబ్బ:** స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి. **సమస్య నిర్లక్ష్యం:** తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు. **రక్తంలో చక్కెర.. రక్తపోటు:** ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు,

# కృష్ణ తండా కార్యదర్శి పై ఆరోపణలు...?

**- ఖండించిన ఎంపీడీవో జగదీష్ కుమార్...!-పారిశుద్ధ్యం పనులలో కార్యదర్శి పనితనం మంచిగానే ఉంది గ్రామస్తులు.-కార్యదర్శి పై కావాలనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు.:మాజీ ప్రజా ప్రతినిధులు**





హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి09(తెలంగాణ పత్రిక)పాత్రికేయులు తప్పుడు వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎంపీడీవో జగదీష్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కృష్ణ తండా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం మరియు పంచాయతీ విధుల నిర్లక్ష్యంపై గత పది రోజులుగా వివిధ ఆన్లైన్ పత్రికల యందు వచ్చిన వార్తలపై విచారణ గురించి మండల ఎంపీడీవో జగదీష్ కుమార్ గ్రామ పంచాయతీని సందర్శించి, గ్రామ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకొని, క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను ఉన్నత అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగదీష్ కుమార్ మాట్లాడుతూ విచారణ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ వ్యక్తులను, మాజీ ప్రజా ప్రతినిధులను విచారణ చేయడం జరిగిందని సంబంధిత పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పార్వతి విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన అంశాలు మరియు పారిశుద్ధ్యనికి సంబంధించి పత్రికలో వచ్చిన వార్తలు పూర్తి నిరాధారముగా ఈ విచారణలో తేలింది. ముఖ్యంగా గ్రామానికి సంబంధంలేని ఎక్కడో ఉన్న ఫోటోలను చూపించి గ్రామంలో ఈ పరిస్థితి ఉన్నది అని వార్తలు రాయడం జరిగింది. అలాగే పంచాయతీ కార్యదర్శి ఈ గ్రామంతో పాటు ఇన్చార్జిగా రామచంద్రపురం గ్రామానికి వెళ్లి పారిశుధ్యం, హరితహారం, నర్సరీలు, పన్నుల వసూలు ఇతర పనులు చేయడం జరుగుతున్నట్లు ఇట్టి విచారణలో కనుగొనడం జరిగింది. మాకు జర్నలిస్టులు అంటే ఎంతో గౌరవం ఉందనీ ఎందుకంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే మంచి పనులను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయం. కానీ ఈ మధ్యకాలంలో ఎవరో ఒకళ్ళు డబ్బులు డిమాండ్ చేయడం, ఇవ్వకపోతే మీ మీద నెగిటివ్గా వార్తలు రాస్తామని బెదిరించడం అలవాటైపోయింది. ఇటువంటి చర్యని మేము పూర్తిగా ఖండిస్తున్నాము. మరొకసారి ఇటువంటి నిరాదార ఆరోపణలు రాసి మీరు ఇబ్బంది పాలు కాకూడదని, లేకపోతే నిరాధార ఆరోపణలు చేస్తే వారిపై తప్పకుండా ప్రభుత్వం తరపున చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సదరు నెగటివ్ వార్త రాసిన విలేకరిని హెచ్చరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామాన్ని సందర్శించి, పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించడం. నర్సరీ నిర్వహణల మరియు పన్నుల వసూలు తో పాటుగా ఇతర ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతున్నది. ఎవరి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం ఇప్పటివరకు జరగలేదని విచారణ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలతో పాటుగా పారిశుధ్యం సక్రమంగా నిర్వహించేలా గ్రామపంచాయతీ సిబ్బందితో పని చేయించడం జరుగుతున్నది. పత్రికలలో వచ్చిన వార్తలు అంతా నిరాధారమని అట్టి ప్రదేశాలు అసలు తమ గ్రామానికి చెందినవి కావనీ కావాలనే ఉద్దేశపూర్వకంగా పంచాయతీ కార్యదర్శి మీద ఇబ్బంది పెట్టేలా సదరు పత్రిక విలేకరి వ్యవహరించడం గతంలో కూడా జరిగినది అని శంకర్ వివరించారు. పంచాయతీ కార్యదర్శి విధులలో నిర్లక్ష్యంగా వివరించడం జరగలేదని, ఉద్దేశపూర్వకంగానే సదరు విలేకరి వార్తలు రాస్తూ పంచాయతీ కార్యదర్శిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అజ్మీర గోపి వివరించారు. పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఎప్పుడు జరగలేదని ప్రతిరోజు గ్రామాన్ని సందర్శించడం అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అని ఈ సందర్భంగా భూక్య బాలాజీ ఎంపీడీవోకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తండా గ్రామ పెద్దలు, ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



### రత్నాల వాగు,ఈదుల వాగు లపై

# హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

**సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి**

**-కల్లూరి మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 09:ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ఈదుల వాగు రత్నాల వాగులను:ఆదివారం రోజున పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి పట్టణంలో ఆలేరు ,బహదూర్ పేట మధ్యలో రత్నాల వాగు ఈదుల వాగులపై లో లెవెల్ కల్వర్టుల వలన వర్షాకాలంలో ఏ కొంచెం వరద వచ్చినా ఆలేరు నుండి మోటకొండూరు ఇతర మండలాలకు ప్రయాణ నిలిచిపోతుందని వెంటనే ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పోరుబాట సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ వర్షాకాలం వస్తే జాతీయ రహదారి తప్ప ఇతర మండలాల తో సంబంధాలు లేకుండా వరద దిగ్బంధనంలో పట్టణం ఉంటుందని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలు విచ్చించి నిర్మాణం చేపడుతున్న సమీకృత కూరగాయల మార్కెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనం పెట్టి మార్కెట్ను పూర్తి చేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి ఉన్న కట్టడాలు




శిధిలావస్థకు చేరే పరిస్థితి వస్తుందని ఆలేరు పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ను వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారుఅసంపూర్తి నిర్మాణాలతో ఉన్న మార్కెట్ పరిసరాలను పరిశీలించి మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం కొరకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాయకులు మొరిగాడి రమేష్ మోరిగాడి చంద్రశేఖర్ వడ్డేమాన్ బాలరాజు రాజేష్ మోరిగాడి లక్ష్మణ్ గనగాని రాజు సాయిని కళ్యాణ్ సకినాల సిద్ధిరాములు వెంకటేశం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం.

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మార్చి 09కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. ఆదివారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు



ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఆదివారం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

## శివలింగాల గుట్టపైన చెట్టుకి చున్నీతో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



కొడిమ్యాల మార్చి 09.తెలంగాణ పత్రిక. .కోడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామంలో తేదీ 09-03-2025 రోజున ఉదయం సుమారు 11 గంటలకు మన్నెగుంట్ల పుష్పలత. 24 సంవత్సరాలు, వడ్డెర కులం, గత కొన్ని సంవత్సరాల నుండి ఆమె మతిస్థిమితం సరిగా లేనందున మరియు ఆర్థిక ఇబ్బందుల వలన తన జీవితం పై విరక్తి చెంది దమ్మయ్యాపేట గ్రామ శివలింగాల గుట్ట పైన ఒక చెట్టుకి తన యొక్క చున్నీతో తనకు తానుగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించిందని తన యొక్క తల్లి లక్ష్మి. కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు అని తెలిపారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, తెలంగాణ పత్రిక, మార్చ్,9. వేములవాడ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ కల్యాణకట్టలో తల నీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తరించారు. కోడెమొక్కుల క్యూలైన్‌లో సుమారు రెండు గంటలపాటు నిరీక్షించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు.

## ఆదమరిస్తే అంతే.. చోద్యం చూస్తున్న అధికారులు



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల- మోత్కూర్ వెళ్లే వాహనదారులు, పాదాచారులు ప్రతినిత్యం ఎంతోమంది తమ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తు వెళ్తుంటారు .

మండల కేంద్రంలోని మూలమలుపులు, ప్రధాన కూడల్ల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుండాల -జీడికల్, గుండాల- పాచిల్ల మరియు ప్రధాన కూడల్ల వద్ద ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బొద్దుల లక్ష్మమ్మకు నివాళు లర్పించిన కూతుర్లు, గ్రామస్తులు



తుర్కపల్లి, మార్చ్ 9 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బొద్దుల లక్ష్మమ్మ ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి కూతుళ్లు, మనమలు, మనమరాలు, గ్రామస్తులు ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిక్కా శారద, భోగ బాలమని ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దుల ఉపేందర్ ,చిక్కరాజు ,సిద్దుల రాజు, గోవింద రాజులు ,గుజ్జ శ్రీను, గుజ్జ కిరణ్ ,భోగ అంబరీష్, భోగ సునీల్, ఎక్కల దేవి కిరణ్ ,పలుగుల నవీన్ కుమార్, గుజ్జ మనోహర్, సూరంపల్లి మురళి, పలుగుల రమణ ,గోపాల్ ,మహేందర్, అమరేందర్, ప్రకాష్ ,భూపాల్, ఆంజనేయులు ,కొండ చంద్రం, వెంకటేశం, సత్యం ,నీలం రవి, పలుగుల సత్యం ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకం

### - సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాంలో వక్తలు నవత దేశ్ పాండే ప్రదీప్ కుమార్





కొడిమ్యాల మార్చి 09.తెలంగాణ పత్రిక. సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ కరింనగర్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం ఆదివారం స్థానిక పాండురంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది.సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకంగా మారిందని ప్రముఖ యూట్యూబర్,జర్నలిస్ట్ నవత దేశ్ పాండేఅన్నారు.ఈ కార్యక్రమంలో 'భారతీయ సమాజంలో స్త్రీ" అనే అంశం పై జర్నలిస్ట్ నవత మాట్లాడారు.ఆడవారిని గౌరవించే సుసాంప్రదాయం కేవలం హిందూధర్మంలోనే ఉందని,భారతీయ మహిళలు ప్రపంచంలోని అన్ని సాంప్రదాయాలలోని మహిళల కన్నా ఆదర్శవంతమైనవారని చెప్పారు.ప్రస్తుతం భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల మీద సామాజిక మాధ్యమాలలో విషప్రచారం జరుగుతోందని ,దానిని ఎదుర్కోడానికి ప్రతీ మహిళ వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి లాగా శక్తిస్వరూపిణిలా మారి తప్పుడు ప్రచారాల్ని.తిప్పికొట్టాలని,భారతీయ మూలాలను మరవకూడదని తెలిపారు.ఆడవారంటే వంటింటి కుందేల్లు కాదని,వారు విజ్ఞానగనులని వేదకాలం నుండి నిరూపింపబడుతుందన్నారు.వేదకాలం నుండి మహిళలకు అపారమైన గౌరవం ఉండేదని,మగవాళ్ళు ఆచరించే ప్రతి ధర్మకార్యం లోను సమానమైన స్థానం స్త్రీ కి ఉందన్నారు.దీనివల్ల సాన్నిహిత్యం పెరిగి స్నేహం దృఢమవుతోందని,అందుకే ఆమెకు అర్థాంగి అనే పేరు సార్థకమైందని, ఆనాటి ఈ మహోన్నతభావనే ఈనాటికి స్త్రీలపై ఉత్తమమైన ప్రభావాన్ని చూపించి తన బాధ్యతలను అభ్యుదయ పథంలో ప్రకాశిస్తోందని తెలిపారు.అతి పవిత్రమైన వేదాలలో మంత్రద్రష్టలుగా స్త్రీలు ఉన్నారన్నారు."యత్రనార్యస్తుపూజ్యంతే రమంతే తత్రదేవతా."అన్న మనుస్మృతి ప్రకారం ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అటువంటి చోట దేవతలు నివసిస్తారన్న వాక్యాన్ని పరమప్రమాణంగా స్వీకరించిన ఈ భారతీయ సమాజంలో అనాదిగా స్త్రీలు పూజింప బడుతూ,గౌరవింపబడుతూ,సర్వసమాజంలో వారి పాత్రను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.పురాణకాలం నుంచి ఈనాటి వరకు ఎటువంటి సవాలునైనా స్వీకరిస్తూ తను దేనికీ తక్కువ కాదని నిరూపించుకుంటోంది మహిళ.,మహిళలో జాతీయవాద భావజాలం మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆమె ఈ సందర్భంగాపేర్కొన్నారు.సమాచార భారతి సంయుక్త కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల కలయికే ఈ సోషల్ మీడియా సంగమం ముఖ్యోద్దేశమని తెలిపారు.నెట్‌వర్కింగ్,ట్రెండ్ సెట్టింగ్ లక్ష్యంగా నిత్య శక్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా లోని అసత్య కథనాలని సరైన నిజాలతో తిప్పికొట్టడంలో సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలంగా ఉండాలని తెలిపారు.అలాగే,సోషల్ మీడియా ద్వారా కంటెంట్ అందించేవారంతా ఆ కంటెంట్ ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందనేది ఆలోచించి,దేశానికి మేలు చేసే రీతిలో ప్రధాన స్రవంతి మీడియాని సైతం ప్రభావితం చేసేలా పనిచెయ్యాలని సూచించారు.సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగేలా మీడియాను నడిపించగలగాలన్నారు.ప్రతి ఒక్కరూ మన దేశం,మన సమాజం,మన సంస్కృతి అనే దృష్టికోణంతో శక్తిమంతమైన కథనాలు ఇవ్వాలని తెలియజేస్తూ,సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్లు కథనాన్ని ఆసక్తి కలిగించేలా మొదలుపెట్టడం,వీలైనంత క్లుప్తతను పాటించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తడిగొప్పుల శంకరయ్య,పురాణం రాము,గీకూరి శ్రీనివాస్ ,సామల కిరణ్,కట్టావేణుగోపాల్,ఎలగందుల సత్యనారాయణ,విమల్ ,బాలరాజు తదితరులతో పాటు అనేక మంది కార్యకర్తలు ,సోషల్ మీడియా బాధ్యులు కొడిమ్యాల సోషల్ మీడియా బాధ్యులు చెన్న దేవేందర్ కంచర్ల గంగా చారి పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్టు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-9 నేరాలుఅంతరాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్టునిజామాబాద్ ప్రతినిధి ఘరానా నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, ఎల్.రాజా వెంకట్ రెడ్డిఏసీబీ ఎల్ రాజా వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిందితులు సుమారు నాలుగు రోజుల క్రితము నవిపేట్ లోని గంగా వైన్ షాప్ ముందు పార్కింగ్ చేసి ఉన్నటువంటి హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ ను దొంగతనం చేశాడు, ఇదే కాకుండా నవీపేట్ లో ఇంకా 05 బైక్ లు , రెంజల్ లో 01, బోధన్ టౌన్ లో 01 మరియు బాసర లో 01 పలు దొంగతనలు చేసినాడు. అంతే కాకుండా ఏ2 అయిన సయ్యద్ సోహెల్ తో కలిసి నవీపేట్ లో ఇంకో బైక్ దొంగతనం చేసి, ఈ బైక్ లు అన్నీ ఏ1 ఇంటి వెనుకల రహస్యంగా దాచిపెట్టి , వీటన్నిటిని ఇద్దరు కలిసి మహారాష్ట్ర లో మరి కొన్ని దొంగతనాలు చేసాకా అన్నీ కల్పి అమ్ముకుందామని నిర్ణయించుకునారు.అందులో బాగంగా ఈ రోజు నవీపేట్ లో మేకల అంగడి ఉందని,మళ్ళీ ఇద్దరు కలిసి కొన్ని బండ్లు దొంగలించలని వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అంతే కాకుండా ఏ2 సయ్యద్ సోహెల్ మహారాష్ట్ర లోని,ఉమ్రి,ధర్మబాద్ మరియు బొకార్ ల లో కూడా దొంగతనలు చేశాడనీ ఏ సి పీ తెలిపారు.ఈ కేసు ఛేధనకు నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, ఎల్.రాజా వెంకట్ రెడ్డి అధ్వర్యంలో బి.శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆర్. లక్ష్మయ్య ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ నవీపేట్ , రాజశేకర్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ మాక్లూర్, గంగాధర్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ టౌన్-ఐదవ మరియు క్రైమ్ పార్టీ సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించి జరిగిన అంతరాష్ట్ర కేసులలో నిందితులు గా ఉన్న తహసీన్ ఖాన్ మరియు సయ్యద్ సోహెల్ ల ను పట్టుకున్న పై పోలీసు ఆఫీసర్ మరియు సిబ్బంది అందరిని అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, అబినందిచరు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆర్. లక్ష్మయ్య, ఇంచార్జ్ ఎస్ఐ పిఎస్ నవీపేట్. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రత్నాల వాగు,ఈదుల వాగు లపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

### - సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి
### - కల్లూరి మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 09ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ఈదుల వాగు రత్నాల వాగులను:ఆదివారం రోజున పరిశీలించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి పట్టణంలో ఆలేరు ౹బహదూర్ పేట మధ్యలో రత్నాల వాగు ఈదుల వాగులపై లో లెవెల్ కల్వర్టుల వలన వర్షాకాలంలో ఏ కొంచెం వరద వచ్చినా ఆలేరు నుండి మోటకొండూరు ఇతర మండలాలకు ప్రయాణ నిలిచిపోతుందని వెంటనే ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పోరుబాట సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ వర్షాకాలం వస్తే జాతీయ రహదారి తప్ప ఇతర మండలాల తో సంబంధాలు లేకుండా వరద దిగ్బంధనంలో పట్టణం ఉంటుందని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు.అనంతరం పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలు విచ్చించి నిర్మాణం చేపడుతున్న సమీకృత కూరగాయల మార్కెట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనం పెట్టి మార్కెట్ను పూర్తి చేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి ఉన్న కట్టడాలు శిధిలావస్థకు చేరే పరిస్థితి వస్తుందని ఆలేరు పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ను వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారుఅసంపూర్తి నిర్మాణాలతో ఉన్న మార్కెట్ పరిసరాలను పరిశీలించి మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం కొరకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాయకులు మొరిగాడి రమేష్ మోరిగాడి చంద్రశేఖర్ వడ్డేమాన్ బాలరాజు రాజేష్ మోరిగాడి లక్ష్మణ్ గనగాని రాజు సాయిని కళ్యాణ్ సకినాల సిద్ధిరాములు వెంకటేశం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



### - వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మార్చి 09కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.ఆదివారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.ఆదివారం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





మందమర్రి టౌన్ మార్చి 09 (తెలంగాణ పత్రిక) గత స్మృతులను తిరిగిస్మరించుకుంటూ పూర్వ విద్యార్థుల కలయిక ఆనందోత్సాహాల మధ్య సాగింది. జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాల 1999-2000 విద్యా సంవత్సరాల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత పాఠశాలలో కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు తరగతిలో అల్లరి చేసిన రోజులు, గురువులు నేర్పిన క్రమశిక్షణ, వారు ఉపయోగించిన ఊత పదాలు, దండించిన విధానం గుర్తు చేస్తూ మధురానుభూతుల్లో మునిగిపోయారు.- ఉపాధ్యాయులకు గౌరవ వందనం...తమ జీవితాల్లో మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు పూల మాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల లో అప్పటి ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ప్రేమ్ సాగర్, జగన్, బాలికల ఉన్నత పాఠశాలలో నాగేశ్వర్ గౌడ్, స్వామి, గురు ప్రసాద్, ఫక్రుద్దీన్, రమా, జ్యోతి లను ఘనంగా సన్మానించారు. గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు. మహాసమ్మేళనాలు జరుపుకోవడం వల్ల స్నేహబంధం పటిష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు. అపూర్వ కలయికను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు కుడిపూడి శ్రీనివాస్, అరుణ్, మిడిదొడ్డి శ్రీను, రాజమౌళి, రాజు, చందు, రమేష్ లకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరాసన దీక్ష...



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 9. పోతంగల్ మండలంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎం.ఎస్.పి. నాయకులు నిరవధిక నిరాసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపుర్ పోచీరాం మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు అమలు చేయకుండా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవ రావు ఉపాధ్యక్షుడు కర్రోళ్ల సాయిలు ప్రధాన కార్యదర్శి మేత్రి సంగయ్య సహాయ కార్యదర్శి బాలయ్య కార్యదర్శి జండా వెంకటి ముఖ్య సలహాదారులు బండారి బాలయ్య గంగారం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు కంప్యూటర్ అందజేత



కామారెడ్డి, మార్చి 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలంలోని తలమడ్ల గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఇందూరి నరేష్ కుమార్ యూఎస్‌పి (కామారెడ్డి) వారి తండ్రి కీ ర్తి శేషులు శ్రీ లక్ష్మ గౌడ్ (%ౕ౦% టీచర్ ) జ్ఞాపకార్థం కంప్యూటర్ ను శనివారం వీరాలంగా అందజేశారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట ఎంఈఓ పూర్ణచంధర్ అభినందనలు తెలియచేశారు. పాఠశాల తరుపున దాత కు చిరు సన్మానం చేశారు. ఈ కంప్యూటర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇందూరి రమేష్ కుమార్ ,గంగమోహన్, పాఠశాల సిబ్బంది , కవిత ,దుర్గాప్రసాద్, సునీల్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా మరొకసారి ధాత నరేశ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలియ చేశారు .

# కోర్ట్ ఆర్డర్ అమలు చేయని కామారెడ్డి జిల్లా సర్వేయ- పట్టించుకోని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్

- 2016 సంవత్సరం నుండి అధికారుల చుట్టూ
- తిరుగుతున్న బాధితుడు - 70 సంవత్సరాల వృద్ధుడు ఇప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నంలోనే ఉన్నాడు
- న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటా అన్నారపు వెంకటరెడ్డి



కామారెడ్డి , మార్చి 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అన్నారపు వెంకట్ రెడ్డి 70 సంవత్సరాలు గల వృద్ధుడు తన భూమిని అక్రమంగా ఇతరులు కబ్జా చేయడంతో దానిని సాధించుకునేందుకు 2016 సంవత్సరం నుండి మండల తాసిల్దార్, డివిజన్ ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారినా అతను 2018 సంవత్సరంలో తన సర్వే నెంబరు 406 భూమిలో నుండి జయరామ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రెండు ఎకరాల 30 గుంటలను కబ్జా చేశాడని తనకు న్యాయం చేయాలని కోరుతూ కామారెడ్డి కోర్టును 2018 సంవత్సరంలో ఆశ్రయించాడు. 2019లో స్పందించిన కోర్టు జెయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ పూర్తి చేసి హద్దులు నిర్ణయించారు. అట్టి హద్దులను తిరిగి జయరామ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి తొలగించడంతో తాను తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వద్దకు తిరిగిన ఫలితం లేక తిరిగి 2019 సంవత్సరంలో హైదరాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సైతం అన్నారపు వెంకట్ రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చి ప్రత్యక్షంగా రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి, కామారెడ్డి జిల్లా కలెక్టర్కు, కామారెడ్డి ఆర్ డి ఓ కు, కామారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్ సర్వేయర్ కు, కామారెడ్డి తాసిల్దార్ కు, తదితరులకు పంపిస్తూ కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ అయిన దేవునిపల్లి ఎస్సై కి దీంతోపాటు కబ్జా చేసిన బానోతు జయరాములకు నోటీసులను జారీ చేసింది. అయినప్పటికీ ఇప్పటివరకు తనకు తన భూమిలో హద్దులు చూపించడం లేదని ఆయన గత కొద్ది రోజులుగా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, కామారెడ్డి తాసిల్దార్ కార్యాలయల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. నన్ను భయభ్రాంతులకు గురి చేశారు. తన భూమిని తనకు ఇప్పించాలని వివిధ అధికారుల చుట్టూ తిరుగుతున్న సమయంలో తన భూమిని కబ్జా చేసిన బానోత్ జయరాం అనుచరులు తనను భయభ్రాంతులకు గురి చేశారని తాను తన రక్షణ కోసం పిస్తోల్ ఇవ్వవలసిందిగా సైతం కామారెడ్డి జిల్లా ఎస్పీకి అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినా బానోత్ జయరాం కు తన పక్కనే ఉన్న స్థలం జమానులైన లాబిశెట్టి రమేష్ కుమార్, కొక్కొండ శ్రీనివాస్, బి రాజు, బి చిన్న నరసయ్య, పి లక్ష్మి, కే మురళి




యాదవ్, గరిగె మల్ల గౌడ్, గరిగ యాద గౌడ్ అనే వీరు వారి భూమిని ఇతనికి వెంచర్ నిమిత్తం విక్రయించారు. సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారి పనిలో పనిగా తన భూమిని కూడా కబ్జా చేశాడు. అతని భూదాహానికి నన్ను బలి చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా కామారెడ్డి తహశీల్దార్ స్పందించి తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నా అన్నారు.

# ఆరు నెలల్లో వంతెన నిర్మాణం పూర్తి చేస్తాం

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి
- పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రూ. 6 కోట్ల 85 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడ, మార్చి -09(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ నుంచి వేములవాడ పట్టణాన్ని అనుసంధానం చేసే రెండో వంతెన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ రెండో బ్రిడ్జి నిర్మాణానికి రూ 6 కోట్ల 85 లక్షల వ్యయంతో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. మర్రిపెల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, లచ్చపేట రిజర్వాయర్, చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో భారీగా నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి మంజూరు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వేములవాడ పట్టణంలో సుమారు రూ. 700 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు, రూ.35 కోట్లతో నిత్య అన్నదాన సత్రం, ఆలయ విస్తీర్ణ చేపడుతున్నామని పేర్కొన్నారు. భక్తులకు శీఘ్రంగా దర్శనం కలిగించేలా ఆలయ విస్తరణ చేపడుతున్నమని విప్ తెలిపారు. మే నెలలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర శేఖరశర్మ వేములవాడ కు రానున్నారని వెల్లడించారు. ఆలయ నిర్మాణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామి వారి దర్శనాన్ని భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఉత్తమ విద్య అందించేలా రుద్రంగి మండల కేంద్రంలో ఎటీసి కాలేజ్, మేడిపల్లి జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణంలో నష్టపోయే వారికి తప్పకుండా నష్టపరిహారం చెల్లిస్తామని వెల్లడించారు. నష్టపోయే వారికి భూసేకరణ చట్టం ప్రకారం తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ తో పనుల్లో కొంత జాప్యమైందని చెప్పారు. దుకాణాలు పూర్తిగా కోల్పోతున్న వారికి మధ్య మార్గం ద్వారా ప్రత్యామ్నాయం చూస్తున్నామని తెలిపారు.రైల్వే లైన్లో భూమి పోతున్న వారికి కూడా తప్పకుండా న్యాయం చేస్తామని విప్ స్పష్టం చేశారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బస్ డిపో పక్కన ఆగిపోయిన ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు.రూ.80 లక్షలతో మార్కెట్ సముదాయం వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో రూ.80 లక్షలతో అన్నీ ఒకే రకంగా కూరగాయల సముదాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. కొనుగోలుదారులు,అమ్మకందారులకు ఉపయోగపడేలా, సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు చేయిస్తామని విప్ తెలిపారు.వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో 10 లక్షలతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రకటించారు.ఇప్పటికీ పట్టణంలో 34 సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నిత్యం తాను ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటునన్నారు. కోనరావుపేట మండల పరిధిలో త్వరలోనే పెండింగ్లో ఉన్న బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపడతామని ప్రకటించారు. వేములవాడ పట్టణంలో గంగమ్మ దేవాలయానికి ఒక నడిచిపోయేట్రాక్ ఏర్పాటు చేస్తామని విప్ తెలిపారు.ప్రజలు తమ ప్లాట్లను క్రమబద్ధికరించుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అర్హులైన వారందరూ తప్పకుండా వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.తద్వారా 25 శాతం రాయితీ కల్పిస్తారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో



అర్ధాంతరంగా ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేస్తామని విప్ ఆది శ్రీనివాస్ హామీఇచ్చారు.విప్ ప్రత్యేక శ్రద్ధతోనే..కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడలో దాదాపు 10 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతోనే పనులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఆయా శాఖ మంత్రులను ఒప్పించి బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. భూసేకరణ ఇతర పనులను రెండు నెలల్లో పూర్తి చేసిన వేములవాడ ఏ ఆర్డీవో, తహసిల్దార్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, నీటిపారుదల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డి ఈ శాంతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# యాంటీ డ్రగ్స్ అవేర్నెస్‌లో భాగంగా ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

మందమర్రి టౌన్ మార్చి 09 (తెలంగాణ పత్రిక) ఒక్క పరుగు తేడాతో పోలీసుల విజయంక్రీడలతో యువతకు స్ఫూర్తిమందమర్రిమాదకద్రవ్యాల ముప్పు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో యువతను నేరపు మార్గాల నుంచి మరల్చేందుకు క్రీడలు గొప్ప సాధనమని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు "యాంటీ డ్రగ్ %-% ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్" పేరుతో మందమర్రిలో క్రికెట్ పోటీ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ మ్యాచ్ మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో ఒక్క పరుగు తేడాతో పోలీసుల జట్టు విజయం సాధించింది.ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసుల జట్టు 111 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ప్రెస్ క్లబ్ జట్టు 110 పరుగుల వద్ద ఆగిపోయింది. పోటీ అనంతరం విజేతలకూ రన్నరప్‌లకూ బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విన్నర్ ట్రోఫీని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డికి, రన్నర్ ట్రోఫీని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్‌కు అందజేశారు. అదేవిధంగా, మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన మందమర్రి ఎస్సై రాజశేఖర్‌కు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డును బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయి. చిన్న వయసులోనే యువత ఈ వ్యసనాల బారిన పడటం భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తోంది. డ్రగ్స్ వలలో చిక్కుకున్నాక బయటపడటం చాలా కష్టతరం. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతంగా ముందుకు రావాలి" అని సూచించారు.బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ, "డ్రగ్స్ యువతను జీవితానికే దూరం చేస్తున్నాయి. ఇది ఒక్క వ్యక్తిని కాదు, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేసే ముప్పుగా మారింది. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులు మాత్రమే కాకుండా, ప్రజలందరూ కలిసి కృషి చేయాలి. క్రీడలు యువతను నేరాల నుంచి దూరంగా ఉంచేందుకు మంచి మార్గం. అందరూ ఈ భూతాన్ని తరిమికొట్టేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరు జట్ల ఎస్ఐలు, పోలీస్ కానిస్టేబుళ్లు, మందమర్రి జర్నలిస్టులు పాల్గొన్నారు. క్రికెట్ మాదిరిగానే జీవితంలోనూ విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరం. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఎదగాలని ఈ మ్యాచ్ ద్వారా యువతకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.





## ఉమెన్స్ డే సందర్భంగా మోత్కుల భాగ్యలక్ష్మికి ఘన సన్మానం



సిరిసిల్ల, మార్చి 09,(తెలంగాణ పత్రిక) తెలంగాణ విద్యా చైతన్య వేదిక ,రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారు స్థానిక వాగేశ్వరి కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 లో భాగంగా సామాజిక సేవలో వివిధ రంగాల్లో అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా సోదరీమణులను గుర్తించి ఆత్మీయ సన్మాన సత్కారం అందించారు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పోరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ మాట్లాడుతూ మహిళల పాత్రను, వారి స్ఫూర్తిదాయకమైనటువంటి కృషిని పేర్కొన్నారు. ప్రతి మహిళ తన ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని, కుటుంబం పట్ల ,సమాజం పట్ల బాధ్యతాయుతమైన పాత్రను పోషించాలని సందేశం ఇచ్చారు. ఇందులో భాగంగానే కవయిత్రి,రచయిత్రి గా రాణిస్తున్నటువంటి శ్రీమతి తాళ్లపల్లి(మోతుకుల) భాగ్యలక్ష్మీ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా చైతన్య వేదిక, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం, ఉపాధ్యక్షులు అర్కుటి మల్లేశం , 30 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో కార్పొరేటు స్థాయి విద్య

**- సబ్జెక్టుపై పట్టు.. పోటీ పరీక్షల్లో రాణించేందుకు తొలిమెట్టు**
**- కొనసాగుతున్న స్మార్ట్ తరగతులు.. విద్యార్థినుల భవితకు బంగారు భవిష్యత్తు**
**- రాజన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కేజీబీవీల్లో ప్రత్యేక శిక్షణ**
**ప్రత్యేక కథనం**

సిరిసిల్ల, మార్చి 09(తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం)చూడడానికి సర్కారు బడులు కానీ వాటిలో కార్పొరేట్ స్థాయి వసతులు అందిస్తూ ఆంగ్ల మాధ్యమం ద్వారా గుణాత్మక విద్యను అందిస్తుంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా.. పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం శిక్షణ కొనసాగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) ల్లోని విద్యార్థులకు ఉత్తమ బోధనా తరగతుల ప్రక్రియ ముందుకు సాగుతుంది. విద్యార్థులకు భవితకు బంగారు బాట పడనుంది.

### 13 విద్యాలయాల్లో ..

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ విద్యా సంస్థలు, దవాఖానాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో తరచూ తనిఖీలు చేస్తూ పాఠ్యాంశాల బోధన, వసతులు తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠ్యాంశాలపై ఆరా తీస్తున్నారు. స్వయంగా పలు పాఠ్యాంశాలు బోధిస్తూ విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తున్నారు ఇందులో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధించేలా.. పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. బేటి బచావో బేటి పడావో కింద జిల్లాలోని 13 కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాల్లోని 8, 9, 10వ తరగతులు, ఇంటర్



ఫస్టియర్, సెకండ్ ఇయర్ కు చెందిన మొత్తం 3,265 విద్యార్థులకు రూ. 50 లక్షల నిధులతో ఐఎఫ్ పీ( ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) ద్వారా ఇంటర్నెట్ సదుపాయంతో గణితం, ఫిజిక్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో అన్ అకాడమీ ద్వారా ఆంగ్ల మాధ్యమంలో బోధించేలా ఒప్పందం చేసుకున్నారు. ప్రతి రోజు గంట పాటు వీడియో క్లాసులు విద్యార్థులకు విద్యాలయాల టీచర్ల సమక్షంలో చూయిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో వచ్చే అనుమానాలను ప్రత్యేక సమయం తీసుకొని నివృత్తి చేసుకుంటున్నారు

### పోటీ పరీక్షలే లక్ష్యం...

ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రధానంగా పేద, మధ్య, ఇతర తరగతి విద్యార్థులు చదువుతారు. వారికి ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఇతర ఉన్నత సంస్థల్లో ప్రవేశాలు పొందేలా శిక్షణ అందిస్తున్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తుండడంతో వారి భవిష్యత్తుకు బంగారు బాటలు పడుతున్నాయి. ఉత్తమ సంస్థలో ఆధ్వర్యంలో కొనసాగుతుండడంతో విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు అన్ని పోటీ పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు పొందుతున్నారు. తమ పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాల శిక్షణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### విద్యార్థులకు ఎంతో మేలు...

సందీప్ కుమార్ ఝా, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధిస్తూనే పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఉపయోగపడుతుంది విద్యార్థులందరూ శిక్షణను సద్వినియం చేసుకొని అన్ని పరీక్షల్లో రాణించాలి ఉన్నత స్థానాలకు తల్లిదండ్రులు ఆశలు ఆశయాలు నెరవేర్చాలి. సబ్జెక్టులపై మంచి అవగాహనజీ హర్షిత, బైపిసి సెకండ్ ఇయర్ విద్యార్థిని, రుద్రంగి కేజీబీవీమాకు ప్రతిరోజు తరగతి గదులు గంట పాటు శిక్షణ కొనసాగుతుంది. ప్రతి సబ్జెక్టులో బేసిక్ అంశాల నుంచి వివరణ ఇస్తున్నారు దీంతో ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన ఏర్పడేందుకు ఉపయోగపడుతుంది. అనుమానాలను సైతం నివృత్తి చేస్తున్నారు. పీ శ్రీహర్షిణి, 10 వ తరగతి, సిరిసిల్ల కేజీబీవీ మాకోసం ప్రత్యేక ప్రణాళిక ప్రకారం శిక్షణా తరగతులు అందిస్తున్నారు దీంతో మేము పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఒక మార్గం ఏర్పడుతుంది. మా ఉపాధ్యాయుల సమక్షంలో బోధన కొనసాగుతుండడంతో ఎంతో మేలు%ఎ%చేకూరుతుంది మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్ మాల సంఘం కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నిక



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 9 కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం తెలంగాణ మాల సంఘం వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ మాల కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులుగా మిర్జాపూర్ సాయన్న ప్రధాన కార్యదర్శి పోతురాజు రాజు ఉపాధ్యక్షులుగా దండేకర్ సురేష్ గైని శంకర్ కోషధికారిగా దండు భూమేష్ జాయింట్ సెక్రెటరీగా పుప్పల సైదయ్య కాలే సాయిలు ఆర్గనైజింగ్ సెక్రటరీగా బ్యాగరి రాములను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాల సంఘం వ్యవస్థాపకులు ఆయ్యాల సంతోష్ మాట్లాడుతూ... ఈ కార్యవర్గ సభ్యులందరికీ ఆయా మండలాలలో నూతన కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు. మాల సంఘం కులస్తులతో మమేకమై ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ సంఘం అమలు చేసే అంశాలపై దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఈ నూతన కమిటీని ఏకిగ్రీవంగా ఎన్నుకోవడంతో కార్యవర్గ సభ్యులందరికీ అయ్యాల సంతోష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేజీఆర్ యూట్యూబర్ ను సన్మానించిన పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 9 కేజిఆర్ యూట్యూబర్ కల్వకుంట్ల గురిందర్ రావును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు శ్రీగాద గ్రామంలో ఘనంగా సన్మానించారు, ఆదివారం రోజున శ్రీగాద గ్రామపంచాయతీ ఆవరణలో గిరేందర్ రావుకు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించిన అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో గిరేందర్ రావు క్రియాశీలంగా ఉండి జైలుకెళ్లినారని అలాగే పుట్టిన ఊరుకు సేవ చేయాలనే తపనతో గ్రామపంచాయతీకి సీసీ కెమెరాలు ఇచ్చినారని అదేవిధంగా కేజిఆర్ యూట్యూబ్ స్థాపించి పత్రికా వార్తలు విశ్లేషణతో పాటు సామాజిక చైతన్యం కలిగించేందుకు తనే పాటలు రాసి పాడుతూ అందరి మన్ననలు పొందినారని పర్శ హన్మాండ్లు అన్నారు, లాభాపేక్షే ధ్యేయంగా కాకుండా సామాజిక స్పృహతో యూట్యూబ్ లో వచ్చే ఆదాయాన్ని ప్రజలకు పంచాలని గిరెందర్ రావు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు, గిరేందర్ రావు కు భవిష్యత్తులో మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వేములకాశాగౌడ్, కల్వకుంట్ల మోహన్ రావు, సుద్దాల గణేష్, పర్శ శ్రీనివాస్, వీణబోయిన దేవయ్య యాదవ్, వేముల శ్రీనివాస్ గౌడ్, బందెల రాజు, బందెల కిషన్, ప్రశాంత్, వెంకటస్వామి, శ్రీకాంత్, స్వామి, నరసింహులు, లక్ష్మణరావు, సుద్దాల రాము, శ్రావణరావు, మహేష్, సత్యం గౌడ్, రాజు గౌడ్, ప్రభాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అల్లాపూర్ లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..



**- చెత్త పేరుకుపోయి కంపు కొడుతున్న పరిసరాలు..**
**- స్వచ్ఛత పై దృష్టి సారించని అధికారులు..**

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం పడకేసింది. నిర్వహణ సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోని తడి, పొడి, చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డులో వేయాల్సి ఉండగా పంచాయతీ నిర్వహణాధికారి ఇష్టానుసారంగా గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కకి పారవేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామ ప్రజలకు పాదాచారణకు వాటి వల్ల హాని తలపెట్టే ప్రమాదం ఉందని వారన్నారు. గ్రామంలో మురికి కాలువలను సైతం శుభ్రం చేయడం లేదన్నారు. దీంతో ఈగలు దోమలు వాలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల రూపాయలను ఖర్చు చేసి డంపింగ్ యార్డ్ లను నిర్మిస్తే వాటి ఉపయోగం లేక అలంకార ప్రాయంగానే మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యలు పునరావృతం కాకుండా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని,గ్రామాల ప్రజలు అధికారులను కోరారు.

## ఎండుతున్న వరి పొలం..







**- ట్యాంకర్ ద్వారా పొలానికి నీరు**
**- ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9 ఎల్లారెడ్డిపల్లి, హన్సన్పల్లి గ్రామంలో వేసిన వారి పొలాలు భూగర్భజలాలు ఇంకిపోవడంతో వరి పొలాలు ఎకరాలకొద్ది ఎండిపోయిన సంఘటన నెలకొంది. దీంతోచేతికొచ్చే పంట రాకుండా పోతుందని రైతు రాజుమనోవేదనకు గురయ్యాడు. సంఘటన స్థలానికిచేరుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్కుమార్ ఎండిపోయిన వరి పంట పొలాలనుపరిశీలించారు. అనంతరం రైతుమాట్లాడుతూ గత ప్రభుత్వాలకుఎన్నోమార్లుమండలంలోని వివిధ గ్రామాలకు కెనాల్ ద్వారానీటిని సప్లై చేయమని కోరిన ఎవరు పట్టించుకున్నాధులే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తనువేసుకున్న పంట పొలం దాదాపు 5 ఎకరాల వరకుఉంటుందని దీనిలో మూడు బోర్లు వేసిన ఒక చుక్కనీరు కూడా రావడంలేదని దీంతో పంట పూర్తిగానీలమట్టం అయిందని అన్నారు. ట్యాంకర్ ద్వారా నీరు పారించడానికి చాలావరకు భారం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని కెనాల్ల ద్వారా రైతులను నీరు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో చాలావరకు రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేసిన ఇలాంటి దుస్థితి ఏర్పడిందన్నారు.గత ప్రభుత్వాలు పాపమే ఈరోజు రైతులకు శాపంగా మారిందన్నరు. రైతుల పక్షాన నిలబడి రైతులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా రైతులకు కెనల్ల ద్వార అందించే ప్రయత్నం చేయాలని కోరారు. లేని పక్షంలో రైతులు పెద్ద మొత్తంలో రోడ్లపై వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల పొలాలు ఇంత పెద్ద మొత్తంలో ఎండిపోతున్న ఏవోలు,ఏఈవోలు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఏ రైతు పొలంకు ఎంతవరకు నష్టం జరిగిందనేది ఇప్పటివరకు లెక్కలు తీయకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఏవోలు, ఏఈవోలు రైతుల ఇంటింటికి 300 లెక్కలు తీసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాయిడి రాజన్న రైతులు,బిజెపి నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఏది రైతు రుణమాఫీ ఏది ఎమ్మెల్యే ను నిలదీస్తున్న రైతులు

గంగారా (తెలంగాణ పత్రిక మార్చి 9) గర్శగకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బస్సు పున ప్రారంభోత్సవం వచ్చిన ఎమ్మెల్యేను నిలదీసిన రైతులు మాకు ఎలాంటి సౌకర్యాలు కల్పించావు ఎలక్షన్ల ముందు మాకు ఎలాంటి వాగ్దానాలు చేశావు గర్శకుర్తి మండలం చేస్తానని చెప్పావు చేశావా?మండలం ఇవ్వకపోతే నన్ను స్తంభానికి కొట్టు అని చెప్పావు ఏమో శిక్షలు నీవే చెప్పావు అవి చెప్తే బాగుండవు. నీవు అర్థం చేసుకో తరువాతగర్షకుర్తి గట్టు బూత్కూర్ రోడ్డు వేస్తానని చెప్పావు వేసావా?గర్షకుర్తి బోయినిపల్లి రోడ్డు వేస్తానని చెప్పావు వేసావా?నీవు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చావు అని గర్శకుర్తి రైతులు యువకులు మాకు రైతుబంధు ఏది రుణమాఫీ ఏది అని ఎమ్మెల్యేను మేడిపల్లి సత్యం ను నిలదీశారు దీనికి సమాధానం చెప్పలేక నేను అన్ని చెప్పానని కొద్ది నిమిషాల్లో ఉపన్యాసం ముగించుకొని వెళ్లిపోయారు ఇందులో చాలామంది కాంగ్రెస్ నాయకులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కానీ రైతులు ఎమ్మెల్యే ఇలాంటి సమాధానం చెప్పకపోవడంతో మౌనంతో ఇంటికి వెళ్లిపోయారు



## సుభాష్‌నగర్ రామాలయంలో 'తిరు' కళ్యాణం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9నిజామాబాద్ జిల్లా కేంద్రం సుభాష్ నగర్ శ్రీ రామాలయంలో మాస కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్ పర్సన్ సరళ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నెలలో వచ్చే రామచంద్ర స్వామి జన్మ నక్షత్రం రోజున మాస కళ్యాణం చేయడం ఆనవాయితీ అన్నారు. సోమవారం ఉ. 7గం.లకు పుష్యమి నక్షత్రం సందర్భంగా విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంచే ' స్వర్ణామృత ప్రాశన ' ఉంటుందని తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో గంజాయి పట్టివేత..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న ఎండు గంజాయి పట్టుకున్నట్లు సీఐ రఘుపతి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అనుమాదాస్పదంగా తిరుగుతున్న నవీపేట్ మండలం నలేశ్వరం కు చెందిన బీస ప్రవీణ్ ను పట్టుకొనీ బ్యాగ్ ని తనికి చేయగా అందులో 250 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లుగా తెలిపినారు. గంజాయి పట్టివేతలో కీలకపాత్ర పోషించిన ఎస్సై మొగులయ్య మరియు సిబ్బంది ని అధికారులు అభినందించారు.

## ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9నగర ప్రజలుఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ కోరారు. ఆదివారం నగరంలోని 28వ డివిజన్లో పర్యటించారు. అనంతరం జోన్%-%3 కార్యాలయంలో సిబ్బంది హాజరు, ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న ఇంటి యజమానులు వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు. ఆయన వెంట బిల్ కలెక్టర్లు, జవాన్లు తదితరులున్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం




కామారెడ్డి, మార్చ్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నిజామాబాదు నగరంలోని న్యూ హౌజింగ్ బోర్డ్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ హోమియో వైద్యులు డి.వి.వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎస్.స్పందన, డాక్టర్,బి.శ్రీవాణి,ప్రముఖ ప్రభుత్వం ,అయుష్ జిల్లా ఆదిగారి,గంగా దాసు, ప్రముఖ యోగ, సిద్దిరాములు,క్రాంతి కూమర్,బిఎల్ పి,రాష్ట్ర అధ్యక్షులు, దండి వెంకట్, న్యూ హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు, డి,నర్సయ్య,కార్యదర్శి, కమల కర్ రెడ్డి, డిటీఎఫ్,రాష్ట్ర నాయకులు, శ్రీదర్,,హోమియో పతి,డాక్టర్లు,పవన్ కూమర్,మౌఖిక రాజు,ప్రముఖ, సీనియర్, విలేకరులు,జమాల్ పూర్ గణేష్,చింతల గంగాదాసు,వెంకటేష్,నర్సయ్య ,తదితరులు ,పాల్గొన్నారు,హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులకు,ఆర్య నగర్,వియకయక్ నగర్, నాందేవ్ వాడ,గౌతం నగర్,శివాజీ నగర్,గాయత్రి నాగర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో యోగాచార్యులు సిద్దిరాములు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు లక్ష్మినర్సయ్య,సిద్దిరాములు,సబిత,దండి వెంకట్,వాసుదేవరావు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం డాక్టర్ స్పందన,భర్త, ప్రణయ్ తల్లి, తండ్రి, సబిత సిద్దిరాములు, అత్తమామలు, స్వరూప, కుటుంబ సభ్యులు, డాక్టర్, వెంకట్ రెడ్డి గారికి, అయుష్ వైద్యులు,ఇన్ చార్జి సీనియర్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్,గంగాదాస్,డాక్టర్,స్పందన ,డాక్టర్,శివాని, పురుషోత్తం,తదితర ప్రముఖులకు, శ్యాల్వ తో సన్మానం చేశారు ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు, మంచి స్పందన వచ్చింది,

## పరిశ్రమల్లో నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9ఆర్మూర్ నియోజకవర్గంలోని తోలు పరిశ్రమ, లక్కంపల్లి సెజ్లలో నిరుద్యోగులకు అవకాశాలివ్వాలని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్ ఛార్జి మైలారం బాలు విన్నవించారు. ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహకారంతో స్థానిక యువకులకు ఆర్థికభారం లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## జూనియర్ లెక్చరర్ అభ్యర్థుల పోరుబాట

మార్చ్ 9 (తెలంగాణ పత్రిక) విడుదల పట్టణం జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్ 2022లో వచ్చింది 2023లో పరీక్షలు నిర్వహించారు 2024లో ఫలితాలు విడుదల చేశారు.2025 లో ఫిబ్రవరి లో కళాశాలలు కేటాయించారు. అయినప్పటికీ ఇంకా వారికి అపాయింట్మెంట్ ఆర్డర్లు మరియు పోస్టింగ్ ఆర్డర్లు అందుకోలేక పోయారు ప్రభుత్వం నిరుద్యోగులపై ఇంత నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం అని జె ఎల్ అభ్యర్థులు వాపోయారు. గత 15 సంవత్సరాలుగా ఇంటర్ విద్యా వ్యవస్థ అగమ్య గోచరంగా తయారైందని విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి వారు సిద్ధంగా ఉన్నామని కాబట్టి వారికి వెంటనే పోస్టింగ్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి వారు విన్నవించుకుంటున్నారు.ఎందరో మినిస్టర్లను ఎమ్మెల్యేలను సీఎం సలహాదారులను ఐఏఎస్ ఆఫీసర్లను కలిసినా కూడా వారికి ఎలాంటి ఫలితం అందడం లేదు. కాబట్టి వారు ఈనెల ఇందిరాపార్క్ లోని ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహించడానికి పూనుకున్నారు. ప్రశాంతంగా ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి మెసేజ్ ఇచ్చే ఉద్దేశంలో వారు ధర్నా చేయడానికి పూనుకున్నారనీ,దానికి సంబంధించిన పోస్టర్ని వేదికగా రిలీజ్ చేశారు. కనీసం ఇలాగైనా ప్రభుత్వానికి వారి బాధ తెలుస్తుందని ఉద్దేశంతో వారు పర్మిషన్ తీసుకొని మరి ధర్నాకు సిద్ధమయ్యారు.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వారికి అపాయింట్మెంట్ ఆర్డర్లు, పోస్టింగ్ ఆర్డర్లు వెంటనే ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు విన్నవించుకున్నారు. లేనిచో తెలంగాణ కొని అన్ని జిల్లా లోని మహా ధర్నా లో పాల్గొని తదనంతరం ఉద్యమ్మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ




మందమర్రి టౌన్ మార్చి 09 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణం శ్రీపతి నగర్ 15 వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ మజ్జిక సరోజన స్వర్గస్థులైనందున నిరుపేద రాలు అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిమల్ల నర్సింగ్.ఎద్దు వెంకటాద్రి.కుండె రామకృష్ణ. భోగి వెంకటేశ్వర్లు పోలు సంపత్..అంతిమ దహన సంస్కారాలకు ఆర్థిక సాయం చందర్ రూపంలో ( 15000 )-రూపాయలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారి భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల గణేష్ మండలి సభ్యులు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## నవోదయ విద్యాలయంపై అరవింద్ విషప్రచారం..నిజామాబాద్ పార్లమెంటుకు ఒక్క ఇండస్ట్రీనైనా తీసుకొచ్చావా..?

### - సుదర్శన్ రెడ్డి పై ఎంపీ అరవింద్ దిగజారుడు మాటలు..నూడా ఛైర్మన్ కేశ వేణు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-9 జవహర్ నవోదయ విద్యాలయం జిల్లాకు మంజూరు చేసినట్టే చేసి దానిపై కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని నూడా ఛైర్మన్ కేశ వేణు ధ్వజమెత్తారు.ఆదివారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..కేవలం మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే తప్పుడు ఆలోచనలు తప్ప నిజంగా నీకు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని పేర్కొన్నారు.ఎంపీగా గెలిచి పెద్దపల్లి నిజామాబాద్ రైల్వే లైన్ తోపాటు మాధవ నగర్ బ్రిడ్జి మరియు మామిడిపల్లి బ్రిడ్జిలను, అర్సాపల్లీ బ్రిడ్జిలు ఏళ్ల తరబడిగా పెండింగ్ లో పెట్టారని కొన్ని ఏళ్లుగా వాటి పనులు ఇంకా పూర్తి కాకపోవడం ఎంపీ అరవింద్ చేతగానితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరబి పనులు చకచకా జరిగిపోతున్నాయనీ గుర్తు చేశారు. సుదర్శన్ రెడ్డి హయాంలో జిల్లాకు ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజ్ తెలంగాణ విశ్వవిద్యాలయం లాంటి వాటిని జిల్లాకు మంజూరు చేయించారని ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి కోసం అనేక రకాల ప్రాజెక్టులను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. జవహర్ నవోదయ మంజూరు విషయమై మా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి పై ఎంపీ అరవింద్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్, బీజేపీ నాశనం చేశాయని విమర్శించారు. ఫ్యాక్టరీని తెరిపిస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేశారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటుకు ఒక్క ఇండస్ట్రీనైనా తీసుకొచ్చావా..?యువతకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా..? అని ప్రశ్నించారు. అహంకారపూరిత వ్యాఖ్యలు సరికావని ఆయన హితవు పలికారు. నియోజకవర్గానికి ఒక్క జాతీయ కనెక్టివిటీ రోడ్డునైనా తీసుకొచ్చావానీ మండిపడ్డారు.

## ఆర్చరీ నేషనల్ పోటీలకు గడికోట క్రీడాకారులు ఎంపిక

### - జిల్లా అధ్యక్షులు తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి, మార్చ్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ఆర్చరీ నేషనల్ పోటీలకు గడికోట ఆర్చరీ నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ ప్రతాప్ దాస్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఈ నెల 2న జరిగిన రాష్ట్ర స్థాయి మినీ ఛాంపియన్ పోటిల్లో మంచి ప్రతిభ చూపిన (రికర్వ్ అండర్ -15విభాగంలో) బి.ఇందు, అండర్ -13విభాగంలో వర్షిణి, (ఇండియన్ అండర్ -12విభాగంలో) డి. అకుల్ , రమ్య ఈ నెల 22నుండి 28వరకు గుంటూరు లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు అనిల్ కామినేని, జిల్లా అధ్యక్షులు తీర్మల్ గౌడ్, కార్యదర్శి మోహన్ రెడ్డి, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కార్యదర్శి నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, మండల అధికారులు, నాయకులు అభినందించారు.

## అంబేద్కర్ ను అవమానించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రయ్య కునమల్ల



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 09. జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో గురువారం రాత్రి ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడం చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ మాల మహానాడు, బి ఎస్ పి ఆధ్వర్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశంకు దిగ్భ్రాంతి చెందే అంశమని,నిందితుల ఎంతటి వారైనా, వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సై ని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య,బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్ ,పిట్ట నవీన్,కాటం శంకర్,కుక్కల రామయ్య,కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య,తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ రెండవసారి ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు గా కటుకం గోవర్ధన్



కోరుట్ల టతెలంగాణ పత్రిక ఊమార్చి 9.కోరుట్ల పట్టణంలో ఈరోజు నిర్వహించిన కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్షన్లు నిర్వహించగా, అధ్యక్షుడిగా కటుకం గోవర్ధన్,ఉపాధ్యక్షుడిగా వాజిద్, ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రమేష్, కోశాధికారిగా మండలోజు అంజయ్య, గా ఎన్నికైనారు, అధ్యక్షుడు కటకం గోవర్ధన్ మాట్లాడుతూ, తనను నమ్మి రెండవసారి అధ్యక్షుడిగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎల్లవేళలా సొసైటీకి అందుబాటులో ఉంటూ, సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తానని అని పేర్కొన్నారు,

## హైదరాబాద్ లో పద్మశాలి మహాసభ కు చొప్పదండి నాయకులు..




చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 09. హైదరాబాదులో ఆదివారం నిర్వహించిన పద్మశాలి మహాసభకు చొప్పదండి మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు. మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎలిగేటి మల్లేశం, నాయకులు చిందం లక్ష్మీనారాయణ, భీమనాతిని చంద్రయ్య, దూస శ్రీనివాస్,మచ్చ సత్యనారాయణ, దూస మురళి, ఉడుత రాయమల్లు, ఎలిగేటి శ్రీనివాస్,అలిశెట్టి కనకయ్య, ఎలిగేటి రాజయ్య,శంకరయ్య మరియు అన్ని గ్రామాల పద్మశాలి కుల బాంధవులు తరిలారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## మదనాపురంలో మండలంలో

# కనీస సౌకర్యాలు కల్పించండి

**- గతంలో రెండవ బాంబాయిగా ప్రసిద్ధి నేడు కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



వనపర్తి జిల్లా మార్చి 9 తెలంగాణ పత్రిక ప్రతినిధి: మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వం రెండవ బొంబాయిగా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని, ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సులు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటివరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు, పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి అరెస్ట్ మరొకరి పరారీ.. గాలిస్తున్న పోలీసులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 8:– గత నెలలో పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డి మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు లపై పోలీస్ స్టేషన్ నర్సాపూర్ యందు పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటినుండి ఇద్దరు నేరస్తులు పరారీలో ఉన్నారు. ఈ ఇద్దరూ నేరస్తులలో నుండి శనివారం నిర్మల్ ఏ.ఎస్.పి రాజేష్ మీనా ఐపిఎస్ గణిత ఉపాధ్యాయుడు ఆలూరు మోహన్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. మరియు పరారీలో ఉన్న ఆంగ్ల ఉపాధ్యాయుడు మోహన్ రావు గురించి గాలిస్తున్నామని తెలిపారు.

## నక్క రమాదేవి ఆధ్వర్యంలో చలో పద్మశాలి చలో హైదరాబాద్ బహిరంగ సభకు తరలి వెళ్లిన నేరేడుచర్ల పద్మశాలి సంఘం



నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) మార్చి:– 9 మన వాట కోసం,మన హక్కుల కోసం,ఆత్మగౌరవం,అధికారం కోసం, హైదరాబాదులో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే చలో పద్మశాలి మహాసభకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి ఆధ్వర్యంలో చలో పద్మశాలి, చలో హైదరాబాద్ బహిరంగ సభకు నేరేడుచర్ల పద్మశాలి సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెబ్బ రమేష్,నక్క రాంబాబు,నక్క శ్రీను, కొంగరి శీను,పాపని శ్రీనివాస్,పూర్ణచందర్రావు, యరమాధ శేఖర్, చిట్టిపోలు,ఉపేందర్,విప్ప నాగరాజు, రెబ్బ సత్యనారాయణ, రవి, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ నియామకం

**-జిల్లా అధ్యక్షుడిగా బండారి రాజు**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,9(తెలంగాణ పత్రిక) : ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి






రాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మామిడి సుదర్శన్, రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ల ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కొర్నెల్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బండారి రాజు విలేకరులతో మాట్లాడారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేయుటకై దశలవారీగా ఉద్యమాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ సోదరులందరినీ సంఘటితం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ, రాష్ట్ర దెబ్బేట రమేష్ మంగళపల్లి శ్రీను దొమ్మటి ఓదేలు దొడ్డి కిష్టయ్య నేతలకు బండారి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సహకారంతో**



పెబ్బేరు మార్చి09 ( తెలంగాణ పత్రిక)వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో మంచినీటి కష్టాలు తీర్చడానికి పైపులైన్ పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బస్టాండ్ నుంచి జమ్ములమ్మ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన కొత్త ఇళ్లకు పైపులైన్,అలాగే గ్రామ పంచాయితీ దగ్గర నుంచి బండమీది ఇళ్లకు కొత్త పైపులైన్ చేసి తాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం,రాముడు,పుల్లూరు జైపాల్ రెడ్డి,శ్యామ్ సుందర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,గంధం నాగరాజు, పెద్దమన్నెం,వెంకటేష్,రాజేష్,సాయిప్రసాద్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేరేడుచర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ డప్పుల ప్రదర్శన




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 9:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ డప్పు ప్రదర్శనలు భారీ సంఖ్యతో నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మన్నెపము సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ కల్లూరు గ్రామం మాజీ సర్పంచ్ పల్లెపము నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు వింజమూరు ఎంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వింజమూరు శ్రీకాంత్ మాదిగ కార్యదర్శి వింజమూరు శంకర్ మాదిగ డప్పు కళామండలి నేరేడుచర్ల మండల అధ్యక్షులు దోరాపల్లి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చలకూరి శ్రీను మాదిగ ఒగ్గు వీరబాబు మాదిగ ఇరుగు రవి మాదిగ మాతంగి శేఖర్ మాదిగ నందిపాటి హిందూజా మాదిగ ఎం జె ఎఫ్ నియోజకవర్గ నాయకులు ఒగ్గు విశాఖ మాదిగ మహిళా నాయకురాలు డప్పు కళా ప్రదర్శన పలువురిని ఆకట్టుకోవడం జరిగింది.

## రూ.20.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

**- అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే..- పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం..- రేగొండలో 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,9(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలల్లో ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ. 20.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం రేగొండ మండలం రామన్నగూడెం తండాలో రామన్నగూడెం నుండి బుద్ధారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలగిరిలో తిరుమలగిరి నుండి జగ్గయ్యపేట వరకు బీటీ రోడ్డు, రేగొండ లో సైడ్ డ్రైనేజీ, దమ్మన్నపేటలో కొత్తగా నిర్మాణం చేసిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక, పొనగండ్ల, గూడెపల్లి, భాగిర్థిపేట, కొత్తపల్లిగోరి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేపాకలో రేపాక నుండి జోగయ్యపల్లి వరకు బీటీ రోడ్డు, పోచంపల్లిలో పోచంపల్లి నుండి దుంపిళ్లపల్లి వరకు బీటీ రోడ్డు, మడతపల్లిలో మడతపల్లి నుండి పొనగండ్ల వరకు బీటీ రోడ్డు, భాగిర్తిపేట పేటలో భాగిర్తిపేట నుండి రేగొండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ. 30,03,480 విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ , ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయ డంక మోగించాలి..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలోనేని ,లింగ రావు..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం బద్దంపల్లి గ్రామంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి పరిధి గ్రామాల ఇన్చార్జులు పోలేని లింగారావు. నడిగోటి రాము. మల్సన్ రాజేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా పోలినేనిలింగారావు మాట్లాడుతూ శాసనసభ్యులు గండ్రసత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు గతంలో కంటే ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకుఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయబెరీ మ్రోగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలన్నారు ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకువెళ్లాలని అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం రామిరెడ్డి .కాశిరెడ్డి సమ్మిరెడ్డి. సామల సదా రెడ్డి సామల జైపాల్ రెడ్డి. సామల శ్రీనివాస్ రెడ్డి. ఏలేటిసమిరెడ్డి ఆళ్ల తిరుపతిరెడ్డి. అన్నాడిమాధవరెడ్డి .జిల్లెల్ల భూమిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరమే : ఎస్సై సౌజన్య

తాండూర్ : విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మాదారం ఎస్సై సౌజన్య అన్నారు. తాండూర్ ఐబీలోని శ్రీవాణి నికేతన్ పాఠశాలలో కుమార్ బ్రదర్స్ అకాడమీఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జూనియర్ చెస్ చాంపియన్ షిప్ పోటీలకు ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల పట్ల మక్కువను పెంచుకోవాలన్నారు. క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలంటే నిరంతర సాధన అవసరమన్నారు. నిత్య సాధనతోనే మంచి ఫలితాలు పొందవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా చెస్ ద్వారా మేధాశక్తి పెంపొందుతుందన్నారు.పాఠశాల యాజమాన్యం, కుమార్ బ్రదర్స్ ఆధ్వర్యంలో చెస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ పోటీలలో ఎం ప్రహర్ష (ప్రథమ బహుమతి), దేవాన్స్ (ద్వితీయ బహుమతి), హరిచరణ్ (తృతీయ బహుమతి) వీటితోపాటు కేటగిరీల ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెస్ ఆర్బిటర్ సమ్మయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

